# సైన్స్
# విద్యార్థి హ్యాండ్ బుక్

## ప్రాథమిక ఖగోళశాస్త్రం
## పరమాణు నిర్మాణం
## జీవావరణ వ్యవస్థ
## ఆరోగ్యం - వ్యాధి
## చలనం
## ధ్వని








CLI
CONNECTED LEARNING INITIATIVE

An initiative seeded by

TATA TRUSTS

Led by

Massachusetts Institute of Technology

TISS/CEIAR/CLIx/SHb/S/t/21Jun'19

The **Connected Learning Initiative (CLIx)** is a technology enabled initiative at scale for high school students. The initiative was seeded by Tata Trusts, Mumbai and is led by Tata Institute of Social Sciences, Mumbai and Massachusetts Institute of Technology, Cambridge, MA USA. CLIx offers a scalable and sustainable model of open education, to meet the educational needs of students and teachers. The initiative has won UNESCO's prestigious 2017 King Hamad Bin Isa Al-Khalifa Prize, for the Use of Information and Communication Technology (ICT) in the field of Education.

CLIx incorporates thoughtful pedagogical design and leverages contemporary technology and online capabilities. Resources for students are in the areas of Mathematics, Sciences, Communicative English and Digital Literacy, designed to be interactive, foster collaboration and integrate values and 21st century skills. These are being offered to students of government secondary schools in Chhattisgarh, Mizoram, Rajasthan and Telangana in their regional languages and also released as Open Educational Resources (OERs).

Teacher Professional Development is available through professional communities of practice and the blended Post Graduate Certificate in Reflective Teaching with ICT. Through research and collaborations, CLIx seeks to nurture a vibrant ecosystem of partnerships and innovation to improve schooling for underserved communities.

Collaborators:
Centre for Education Research & Practice – Jaipur, Department of Education, Mizoram University – Aizawl, Eklavya – Bhopal, Homi Bhabha Centre for Science Education, TIFR - Mumbai, National Institute of Advanced Studies – Bengaluru, State Council of Educational Research and Training (SCERT) of Telangana – Hyderabad, Tata Class Edge – Mumbai, Inter-University Centre for Astronomy and Astrophysics - Pune, Govt. of Chhattisgarh, Govt. of Mizoram, Govt. of Rajasthan and Govt. of Telangana.

© TISS, 2018

CC BY

Except where otherwise noted, this content is licensed under a Creative Commons Attribution 4.0 International license

Any questions or suggestions or queries may be sent to us at:
contact@clix.tiss.edu

Centre for Education, Innovation and Action Research
Tata Institute of Social Sciences
V.N. Purav Marg, Deonar,
Mumbai – 400088, India
Phone: +91 – 22- 25525002/3/4
www.clix.tiss.edu

# సైన్స్

# విద్యార్థి హ్యాండ్ బుక్

## ప్రాథమిక ఖగోళశాస్త్రం
## పరమాణు నిర్మాణం
## జీవావరణ వ్యవస్థ
## ఆరోగ్యం - వ్యాధి
## ధ్వని
## చలనం

ఈ హ్యాండ్బుక్ చెందినది:

పేరు: ....................................................................................................

క్లాస్: ....................................................................................................

విభాగం: ....................................................................................................

**CLIx subject team**
Anish Mokashi
Anup Saxena
Arpita Pandey
Deepak Verma
Dinesh Kumar Verma
Honey Singh
Judith Perry
Priyanka Saxena
Sayali Chougale
Umesh K Chouhan
V. V. Binoy

**Academic mentor**
Arvind Sardana
Bhas Bapat
Prof. Bholeshwar Dube
Himanshu Srivastva
Prof. Kishore Panwar
Rajesh Khindri
Vivek Mehta

**Academic support**
Amitabh Mukharjee
Anu Gupta
Dr. Ramani Atkuri
Saurav Shome
Dr. Sumit Roy

**Production Management**
Pallavi Seth

**Editors**
C. N. Subramaniam
Madhav Kelkar
Praveen Allamsetti
Rashmi Paliwal
Late Rex D. Rozario
Suresh Kosaraju
Sushil Joshi
Tultul Biswas

**Translators**
Chitti Sreeram
Madhav Kelkar
Lokesh Malti Prakash
Satyamadhvi Nanduri
Shivani Bajaj

**Video development support**
Deepak Verma
Khizar Mohammad Khan
Kumar Mohit
Pallav Thudgar
Tariq Khan

**Software development**
Brandon Hanks
Varun Jain

**Software Support**
Shahid Ahmad

**Illustrations**
Ankita Thakur
Heera Dhurvay
Khizar Mohammad Khan
Tariq Khan

**Design**
Ankita Thakur
Gauri Wandalkar
Ishita Biswas
Kanak Shashi

**Voice over**
Dinesh Kumar Verma
Gaurav Yadav
Honey Singh
Pallavi Seth
Priyanka Saxena
Subeer Kangsabanik
Vandana Pandey

## Special Thanks

Arvind Gupta (for straw flute video), Dominic Mazzoni and Roger Dannenberg (for Audacity Software), Eklavya Bal Vigyanik Team (for textbooks).

We would like to sincerely acknowledge all the resources that we have referred to for the development of our modules.



# ప్రాథమిక ఖగోళశాస్త్రం

# విషయ సూచిక

| యూనిట్ పేరు | పేజీ సంఖ్య |
|---|---|
| **భూమి** | **1** |
| **చంద్రుడు** | **18** |
| **సౌర కుటుంబం** | **35** |

# యూనిట్ 1: భూమి

# పాఠము 1: భూమి యొక్క ఆకారం గోళాకార మా కాదా!

# భూమి

**పరిచయం**

భూమి యొక్క ఆకారం గోళాకారం అని మీరు వినే ఉంటారు. కానీ అది నిజంగా గోళాకారం అని మీరు నిజముగా నమ్ము చున్నారా? మన క్రింద భూమి సమతలంగా ఉన్నట్లు కనిపిస్తుంది. భూమి గోళాకారంగా ఉన్నది అని కనీసం ఒక రుజువు చూపడానికి ఆలోచించారా? అట్టి ఒక రుజువు, 2300 సంవత్సరాల ముందు ప్రతిపాదించినది, తరువాతి పాఠాలలో ఇవ్వబడినది. అంతరిక్షం నుండి తీసిన భూమి చిత్రాలు మన వద్ద ఉన్నాయి, కానీ భూమి గుండ్రంగా ఉన్నదని తెలిసిన తరువాత మాత్రమే మనం అంతరిక్ష నౌకలు పంపగలుగుతున్నాము!

భూమి గోళాకారంలో ఉంటే, అది మనకు సమతలంగా ఎందుకు కనిపిస్తోంది?

ఇది చాలా పెద్దది కావున అది అలా కనిపిస్తుంది! ఒక చిన్న గుండ్రని ఫ్లాస్క్ దాదాపు సమతలంగా కనిపించడం మీరు గమనించవచ్చు.

అలాంటిదే ఇక్కడ జరుగుతున్నది. చిత్రం 1లో, వృత్తం పెద్దగా అవుతున్నది, దాని అంచు మరింత సమతలంగా కనిపిస్తుంది. ఒకే సైజు ఉన్న ఫుట్ బాల్ లో కొంత భాగం, పింగి పాంగ్ బాల్ లో భాగం కన్నా సమతలంగా కనిపిస్తుందా? వ్యాసార్థం పెరిగినప్పుడు వక్రతల వ్యాసార్థం తగ్గుతుంది అనే నియమాన్ని మీరు రేఖా గణితంలో తెలుసుకుని ఉంటారు.



చిత్రం 1: వృత్తం యొక్క వ్యాసార్థం పెరిగినప్పుడు వక్రతల వ్యాసార్థ తగ్గుతుంది

## గ్లోబ్

మీరు ఒక గ్లోబ్ ని చూసే ఉంటారు. ఒక గ్లోబ్ భూమి యొక్క నమూనా. గ్లోబ్ వాస్తవ భూమికి సర్వసమానంగా ఉన్నదా? లేకపోతే, మీకు వీలైనన్ని తేడాలు కనుగొనండి!

ఈ పట్టికలో మూడు తేడా ఇవ్వబడినాయి.

| భూమి | గ్లోబు |
|---|---|
| ఘనము | బోలు (సాధారణంగా) |
| చాలా పెద్ద ద్రవ్యరాశి (5.972 × 10^24 kg) | తేలిక |
| బలమైన గురుత్వాకర్షణ బలం | లెక్కలో లేని గురుత్వాకర్షణ బలం |

మీరు ఇతర తేడా ల గురించి ఆలోచించగలరా?

భూమి గోళాకారంగా ఉంటే, మనం ఎక్కడ నివసిస్తున్నాము? మనం భూమి యొక్క ఉపరితలం అంతటా నివసిస్తాము. భూమి పైన వ్యక్తులు ఎలా నిలబడతారో మనం చూద్దాము.

### కార్యకలాపం 1:గ్లోబ్ పైన మానవుని స్థితిలో ఉండటం (నమూనా)

**మెటీరియల్:** గ్లోబ్, అగ్గిపుల్లలు, పిండి ముద్ద

*ప్రక్రియ:*

1. ఒక గ్లోబ్ తీసుకోండి దానిని స్టాండు నుండి తొలగించండి.
2. నాలుగు అగ్గి పుల్లలు తీసుకోండి ఒక్కోటి ఒక వ్యక్తిని తెలుపుతాయి. అగ్గి పుల్ల తల వ్యక్తి యొక్క తలగా ఉంటుంది.
3. కొంత పిండి ముద్ద సహాయంతో, దాని పైన నాలుగు విభిన్న ప్రదేశాలలో అతికించండి, ఉత్తర ధృవం పైన[1], ఇండియాలో, యు ఎస్ ఎ మరియు దక్షిణ ధృవం అనుకుందాము. వారి కాళ్లు నేలకు తాకినట్లు నిశ్చయపరచండి.

ఈ వ్యక్తులలో కొందరు (ఉదా. ఆస్ట్రేలియా లేదా దక్షిణ ధృవంలో ఉన్నవారు) తల క్రిందులుగా నిలబడినట్లు కనిపిస్తారు. 'క్రిందకి' అంటే మీకు ఏమని అర్థమైంది? మీరు నేల పైన నిలబడినప్పుడు, మీరు దిశను ఎలా నిర్ధారిస్తారు? అది మీ చేతి నుండి జార విడిచిన ఒక రాయి పడే దిశ. రాయి భూమి పైన పడుతుంది ఎందుకంటే దానికి సమీపంలో ఉండే భూమి యొక్క గురుత్వాకర్షణ బలం వలన ఇది జరుగుతుంది. భూమి చుట్టూ వాతావరణం కూడా ఉన్నది అందువలన వాయువులు భూమి యొక్క గురుత్వాకర్షణ బలం వలన భూమి వైపుకి ఆకర్షించబడతాయి. గురుత్వాకర్షణ యొక్క దిశనే మనం 'క్రిందికి' అంటాము. భూమి పైన, ఇది ఎల్లప్పుడూ భూమి యొక్క కేంద్రం వైపు ఉంటుంది. 'క్రింది'కి ఖచ్చితంగా వ్యతిరేక దిశ 'పైక'

గురుత్వాకర్షణ ఉన్న ప్రదేశాలలో మాత్రమే పైకి మరియు క్రిందికి అనే పదాలకి అర్థం ఉంటుంది. కావున అంతరిక్షంలో పైకి లేదా క్రిందికి అనే దిశలు లేవు. మీరు గ్లోబుని మీకు ఇష్టమైన ఏ దిశలోనైనా పట్టుకోవచ్చు. సాధారణంగా, సూర్యుడు ఒక వైపున మరియు భూమి యొక్క కక్ష్య క్షితిజ తలంలో ఉన్నదని అనుకోవడమైనది. భూమి యొక్క భ్రమణ అక్షం భూమి తన కక్ష్యా తలంతో $66.5^0$ కోణం చేస్తున్నది కావున, గ్లోబ్ ఒక స్టాండుకి అమర్చబడి ఉంటుంది మరియు దాని అక్షం $23.5^0$ వంచబడి ఉంటుంది. తరువాతి రెండు పాఠాలలో మనం దీని భ్రమణ అక్షం మరియు కక్ష్య గురించి నేర్చుకుంటాము.

## ప్రాథమిక దిశలు

పైకి మరియు క్రిందికి నిలువు దిశలు నాలుగు అడ్డ (భూమికి సమాంతరం) దిశలు: ఉత్తరం, దక్షిణం, తూర్పు మరియు పశ్చిమం. ఉత్తర ధృవం వైపు ఉండే దిశ ఉత్తరం, దక్షిణ ధృవం వైపు ఉండే దిశ దక్షిణం ఉంటాయి (చిత్రం 2ఎ)ఒకరు ఉత్తర దిశవైపు చూస్తూ ఉంటే, ఆమెకి కుడి చేయి వైపు తూర్పు, ఎడమ చేయి వైపు పశ్చిమం (ఇది ఎల్లప్పుడూ సత్యమే, దీనిని

1 రెండు ధృవాలు భూమి యొక్క భ్రమణ అక్షం దాని ఉపరితలంలో ఖండన బిందువులు.

ప్రయత్నించండి!) చిత్రం 2బి లో లాగా ఉంటుంది.

ఇప్పుడు మీరు నేర్చుకున్నది గీయండి. భూమి మరియు భూమిలో విభిన్న ప్రదేశాలలో నిలబడి ఉన్న వ్యక్తులను గీయండి. బాణాలు ఉపయోగించి క్రింది చిత్రంలో భూమి పైన నిలబడి ఉన్న నలుగురు వ్యక్తుల కొరకు పైకి- క్రింది దిశలు చూపండి.




**చిత్రం** 2ఎ: భూమధ్య రేఖ యొక్క తలం లోపల భూమి కనిపించడం




**చిత్రం** 2బి: ఉత్తర ధృవం పై నుండి భూమి కనిపించడం

దిశలు ఖచ్చితమైనవి కావని మీరు గమనించవచ్చు, అవి భూమి యొక్క స్థితిని బట్టి ఉంటాయి.

## హోరిజోన్

మనం ఒక సముద్రం ఒడ్డుకి లేదా సమీపంలో పెద్ద భవనాలు లేని ప్రదేశానికి వెళ్ళినప్పుడు, మనం భూమిలో భాగాన్ని ఒక డిస్క్ లాగా మరియు దాని పైన ఆకాశం కప్పులాగా చూస్తాము. మన చుట్టూ ఒక ఊహాజనిత వృత్తాకార రేఖ నేల మరియు ఆకాశాన్ని వేరుపరుస్తుంది మనం దీనిని హోరిజోన్ అంటాము. భూమి నుండి ఆకాశం యొక్క చాలా పరిశీలనల కొరకు రెఫరెన్సు గీతగా మనం హోరిజోన్‌ని ఉపయోగిస్తాము. ఉదాహరణకు, సూర్యుడు లేదా ఏదైనా ఖగోళ వస్తువు హోరిజోన్ పైన కనిపిస్తే మనం అది 'ఉదయించింది' అని అంటాము. ఖగోళ శాస్త్రవేత్తలు కూడా హోరిజోన్ నుండి దిశతో (ఉత్తరం/దక్షిణం/తూర్పు/పశ్చిమ) సహా ఒక నక్షత్రం లేదా ఖగోళ వస్తువు కనిపించే కోణాన్ని తెలుపుతారు ఉదాహరణకి, ఒకరు ఈ రోజు రాత్రి 8 గంటలకు చంద్రుడు హోరిజోన్ తూర్పున 30 డిగ్రీలలో పైన కనిపిస్తుందని అనవచ్చు. **జెనిత్,** హోరిజోన్ నుండి అన్ని వైపుల నుండి తలపైన ఖచ్చితంగా 90 డిగ్రీలు చేసే బిందువు.

భూమి పైన నిలబడిన ఒక వ్యక్తి కొరకు హోరిజోన్ ని ఎలా నిర్ణయించవచ్చో చూద్దాము.

ఒక వ్యక్తి గోళాకార భూమి పైన నిలబడ్డారని అనుకుందాము. అతను ఎంత వరకు చూడగలడు? అతని కంటి నుంచి గీచిన స్పర్శరేఖల మధ్య ఉన్న భూమిలో భాగాన్ని చూడగలడు. మానవుడితో పోల్చితే భూమి చాలా పెద్దది అని మనం ఇప్పుడే చూసాము; కావున వ్యక్తి యొక్క ఎత్తు తగ్గిద్దాము(బి); ఇప్పుడు అతను ఎంత వరకు చూడగలడు? భూమి యొక్క వ్యాసార్థం పెంచినప్పుడు స్పర్శరేఖల మధ్య కోణానికి ఏమి జరుగుతుంది? రేఖల మధ్య కోణం పెరిగింది.




**చిత్రం** 3: హోరిజాన్

భూమి వ్యాసార్థం 64,00,000 మీటర్లు మరియు పొడవైన వ్యక్తి యొక్క ఎత్తు 2 మీటర్లు. కావున మనం భూమి పైన ఒక బిందువు లాగా ఉండమా (సి)? ఈ సందర్భంలో దృష్టి యొక్క రేఖల మధ్య కోణం ఎంత ఉంటుంది? మనం దానిని 180o అనుకుందామా? వ్యక్తి నిలబడిన బిందువు నుండి అది ఒక స్పర్శ రేఖ మాత్రమే.

మీరు ఒక సముద్ర తీరం లేదా చాలా సమాంతరంగా ఉన్న ఒక ప్రదేశంలో వెళ్ళి ఉంటారు. మీరు చుట్టూ చూస్తే, మీరు కొద్దిగా ఉబ్బిన డిస్క్ పైన నిలబడినట్లు భావిస్తారు. డిస్క్ కొస దాదాపు వృత్తాకారంగా కొన్ని చెట్లు మరియు ఇతర వస్తువులు కొంత సమానంగా లేకుండా ఉంటుంది. నేల పైన ఈ వృత్తాకార డిస్క్ అంచు లేదా మనం చూసే నేల లేదా వస్తువులకి రేఖని హోరిజోన్ అంటాము. కావున ఇకపై, చిత్రంలో స్పర్శరేఖని 'హోరిజోన్ రేఖ' అంటాము.

ఇప్పుడు ఒక నావికుడు తన నావలో ప్రయాణం చేస్తున్నాడని అనుకుందాము (చిత్రం 4). హోరిజోన్ ఎలా మారుతుంది మరియు అతను ప్రయాణం చేస్తుండగా ఆకాశంలో నక్షత్రాల స్థితి ఎలా మారతాయో చూడండి. ఒక్కో స్థితి నుండి ఏ నక్షత్రాలు నావికుడికి కనిపిస్తాయి? ఇంకా, వాటిలో హోరిజోన్‌కి సమీపంగా ఉన్నవి ఏవి మరియు జెనిత్‌కి ఏది సమీపంగా ఉన్నదో సరి చూడండి?




**చిత్రం** 4: ఆకాశంలో విభిన్న భాగాలు భూమిలో విభిన్న ప్రదేశాల నుండి కనిపిస్తుంది

భూమి పైన విభిన్న ప్రదేశాల లోని వ్యక్తులు ఆకాశం లో విభిన్న భాగాలను చూస్తారు. అందుకే, ఒక ప్రదేశంలో ప్రజలు సూర్యుడు అప్పుడే ఉదయిస్తున్నట్లు , ఇంకొక ప్రదేశంలో మధ్యాహ్నం, ఇంకా ఇంకొక ప్రదేశంలోని వ్యక్తులు సూర్యాస్తమయాన్ని మరియు ఇంకొక ప్రదేశం లోని వ్యక్తులు సూర్యుడు ఇంకా ఆకాశంలో కనిపించకుండా, చీకటి ఆకాశంలో నక్షత్రాలు కనిపిస్తూ ఉండటం చూస్తారు. ఏదైనా ఇవ్వబడిన సమయంలో, సూర్యుడు (హోరిజోన్ పైన) భూమిలో సగభాగం కనిపిస్తుంది మరియు భూమిలోని ఆ భాగానికి అది పగలు అవుతుంది. భూమి పైన మిగిలిన భాగం, సూర్యుడు కనిపించదు మరియు అది భూమిలోని భాగానికి 'రాత్రి' అవుతుంది. ఇంకా, చిత్రం 5 లో, ఎ, బి మరియు సి వ్యక్తులకు మధ్యాహ్నం అయినప్పటికీ, వ్యక్తి ఎ కి మాత్రమే సూర్యుడు నేరుగా తలమీద (జెనిత్ మీద) ఉన్నది. ఇది వ్యక్తి బి కొరకు జెనిత్‌కి దక్షిణంగా ఉన్నది మరియు వ్యక్తి సి కొరకు, ఇది జెనిత్‌కి ఉత్తరం వైపు ఉన్నది. అలా, సూర్యుడు ప్రతి ఒక్కరికీ మధ్యాహ్నం తల మీద రాదు. రేపు మీ ప్రదేశంలో సూర్యుడు తల పైన ఉంటుందేమో సరి చూడండి.




**చిత్రం** 5:భూమి పైన ప్రతి ప్రదేశం నుండి సూర్యుడు మధ్యాహ్నం జెనిత్ వద్ద ఉండదు

చిత్రం 5లో, సూర్య కిరణాలు సమాంతరంగా లేవని మీరు గమనించి ఉంటారు. ఇది మనం చేసే ఒక ముఖ్యమైన అంచనా. సూర్యుడు గోళాకారంలో ఉంటుంది; దీని కిరణాలు అన్ని దిశలలో వెళతాయి. కానీ సూర్యుడు భూమి నుండి చాలా దూరంలో (దాదాపు 150 మిలియన్ కిమీ) ఉన్నది. కావున భూమి పైన పడే ఏవైనా రెండు కిరణాల మధ్య కోణం చాలా చిన్నగా, ఆచరణాత్మకంగా సున్నా అవుతుంది. అందుకే భూమి పైన పడే సూర్య కిరణాలు సమాంతరం అని మనం పరిగణిస్తాము.

ఈ పాఠంలో, భూమి గోళాకారంగా ఉన్నదని మరియు మనం దాని ఉపరితలం అంతటా నివసిస్తామని నేర్చుకున్నారు. మీరు హోరిజోన్, మిగిలిన పాఠాలలో చాలా వాటిలో ఉపయోగించిన భావన గూర్చి కూడా మీరు నేర్చుకున్నారు. మనం నేర్చుకున్న

ఇంకొక ముఖ్యమైన ఉజ్జాయింపు భూమి పైన పడే సూర్య కిరణాలు సమాంతరంగా పరిగణించాలి. తరువాతి మూడు పాఠాలలో, భూమి యొక్క భ్రమణం మరియు పరిభ్రమణం గురించి మరియు వాటి ఫలితాల గురించి కొంత వివరంగా తెలుసుకుంటారు. పాఠాలు 5 నుంచి 8లో, మీరు చంద్రుడి : అది ఎలా కదులుతుంది మరియు దాని ఫలితం ఏమిటి, మనం ఏది చూస్తామో గురించి నేర్చుకుంటారు. పాఠాలు 9 నుండి 12 లో మన సౌర కుటుంబం గురించి మరియు దానికి మించి విశ్వం గురించి నేర్చుకుంటారు. అంతరిక్షం గుండా ప్రయాణం చేయడానికి సిద్ధంగా ఉండండి!

పాఠము 1 భూమి తన అక్షం చుట్టూ భ్రమణం చేస్తుందని మీకు తెలుసు. భూమి పైన ప్రతి బిందువులో అక్షం, వాతావరణ కదలికలో గాలి అణువులు సహా ఒక ఊహాజనిత రేఖ. దీనిని మనం ఒక కార్యకలాపం సహాయంతో అర్థం చేసుకుందాము.

# యూనిట్ 1: భూమి

## పాఠము 2: భూమి యొక్క భ్రమణము

మీరు ఈ క్రింది ప్రశ్నలకు జవాబివ్వగలరా?

1. మీరు ఒక గ్లోబును చూసారా? ఇది దేనిని తెలుపుతుంది?
2. చూడటానికి అది ఎలా ఉంటుంది? దాని ఆకారం, సైజు మరియు రంగు ఏమిటి?
3. మీరు నిజమైన భూమిని చూసారా? మీరు దాని వైపు చూపించగలరా?
4. గ్లోబు నిజమైన భూమి లాగా ఉన్నదా? లేకపోతే, మీకు వీలైనన్ని తేడాలు కనుగొనండి!

ఈ పట్టికలో మూడు తేడా ఇవ్వబడినాయి.

| | |
|---|---|
| భూమి | గ్లోబు |
| నఘు | బోలు (సాధారణంగా) |
| చాలా పెద్ద ద్రవ్యరాశి (5.972 × 10^24 kg) | తేలిక |
| బలమైన గురుత్వాకర్షణ బలం | అతి తక్కువ గురుత్వాకర్షణ శక్తి |

మీరు ఇతర తేడాల గురించి ఆలోచించగలరా?

---

**కార్యకలాపం 1 జియోసింక్రనస్**

*(గమనిక: ది ఆరు బయట నిర్వహించే ఒక కార్యకలాపము. దయచేసి ఈ కార్యకలాపాన్ని ఉదయం లేదా మధ్యాహ్నం చివరి సమయంలో నిర్వహించండి తద్వారా మీరు ఎండలో నిలబడనక్కరలేదు.)*

**మెటీరియల్:** గ్లోబ్, అయస్కాంత దిక్సూచి, కోణమాని, పిండి ముద్ద మరియు అగ్గి పుల్లలు

**ప్రక్రియ:**

1. ఒక మైకు స్టాండుకి గ్లోబుని జతచేయండి.
2. ధ్రువ నక్షత్రాన్ని (మీరు ధ్రువ నక్షత్రం ఉపయోగిస్తే, మీరు దీనిని ముందు రోజు రాత్రి నాడు లేదా 'స్కై వ్యూ' అనే మొబైల్ యాప్ సహాయంతో చేయాలి) లేదా ఒక అయస్కాంత దిక్సూచి ఉపయోగించి ఉత్తరాన్ని గుర్తించండి మరియు గ్లోబు యొక్క అక్షాన్ని ఉత్తరం-దక్షిణం దిశలో నిలబెట్టండి [2].

2 భౌగోళిక ఉత్తర ధ్రువం మరియు అయస్కాంత ఉత్తర ధ్రువం ఒకటి కాదు. మీ దిక్సూచి పట్టుకుని మీరు భౌగోళిక ఉత్తరం ధ్రువం పైన నిలబడినట్లైతే, అది ఉత్తర కెనడాని ఎల్లస్మిరె దీవి వైపు చూపుతుంది. భౌగోళిక ఉత్తరం మరియు అయస్కాంత ఉత్తర ధ్రువాల మధ్య దాదాపు 500 కిలోమీటర్ల వ్యత్యాసం ఉన్నది! అందువలన మనం ఉత్తరాన్ని ధ్రువ నక్షత్రంతో .ముమ్మతఈ ఒడచ్చరిగు
http://gisgeography.com/magnetic-north-vs-geographic-true-pole/

3. భూమి పైన ఏ ప్రదేశంలో అయినా, ధృవ నక్షత్రాన్ని అక్షాంశానికి సమాన మైన కోణంలో చూడాలి. మీ ప్రదేశం యొక్క అక్షాంశానికి సమానమైన కోణంలో గ్లోబుని వాలుగా ఉంచండి (చిత్రం 1 చూడండి).(అక్షాంశాలు: హైదరాబాద్: 170, ముంబై: 190, జైపూర్: 270)
4. జియోసింకర్ని సూర్య కాంతి క్రింద ఉంచండి మరియు ఇండియా పైన ఉండేట్లు తిప్పండి.
5. ఇప్పుడు ఒక అగ్గిపుల్లని తీసుకోండి. అది ఒక మానవుడిని తెలుపుతుందని అనుకుందాము. అగ్గిపుల్ల తల మానవుని తలని తెలుపుతుంది. గ్లోబు పైన పిండి ముద్ద సహాయంతో మీ ప్రదేశానికి అతి సమీపంలో అగ్గి పుల్లని ఉంచండి. అగ్గిపుల్ల గ్లోబుకు నిలువుగా ఉండాలని, మనతో కాదని (దానిని వ్యాసార్థం లాగు అతికించండి) గుర్తుంచుకోండి.
6. ఇప్పుడు గ్లోబు తలం పైన అగ్గిపుల్ల యొక్క నీడని మరియు మీ నీడలు లేదా సమీపంలో ఉన్న వస్తువులను, ఒక స్తంభం, స్థూపం లేదా భూమి తలం పైన ఒక చెటు నీడలు పరిశీలించండి. అవి సమాంతరంగా ఉన్నాయా?




***చర్చ కొరకు ప్రశ్నలు:***

1. గ్లోబు పైన అగ్గిపుల్ల యొక్క నీడ మరియు ధృవాల నీడలు లేదా సమీపంలో ఉన్న ఇతర నిలువు వస్తువుల నీడలు సమాతంరంగా ఉన్నాయి. అంటే మీ వాస్తవ ప్రదేశంలో సూర్యుని సమయాలు జియోసింకర్నులో మీ ప్రదేశంలో లాగే ఉన్నాయి.
2. గ్లోబులో ఏ భాగం సూర్యకాంతిలో వెలుగుగా ఉన్నది? ఈ భాగంలో ఉన్న ప్రదేశాలలో అది పగలు సమయం. పగలు ఉన్న కొన్ని దేశాల పేర్లు నువ్వు చెప్పగలవా? ఇప్పుడు మధ్యాహ్నం అయిన ఒక దేశం పేరు నీవు తెలుపుతావా (సుర్యుడు నేరుగా ఆ దేశం పైన ఉన్న చోటు)? ఒక బిందువు నుండి సూర్యుడు తల పైన కనిపిస్తాడు కానీ ఆ బిందువు గుండా వెళ్లే రేఖాంశం పైన ప్రతి చోట మధ్యాహ్నం అవుతుంది[3].
3. ఇప్పుడు గ్లోబులో సూర్య కాంతి లేని భాగాన్ని (అంటే, చీకటి) గుర్తించండి. ఈ భాగంలో ఉన్న ప్రదేశాలలో ఇప్పుడు రాత్రి అయింది. మీరు ఈ భాగాన్ని జియోసింకర్నులో చూడవచ్చు ఎందుకంటే చుట్టూ కాంతి చెల్లాచెదురుగా ఉన్నది. వాస్తవ భూమిలో, చెల్లాచెదురుగా కాంతి లేదు. భూమి పైన ఉండే కాంతి చంద్రుడి నుండి పరావర్తనమైన సూర్యకాంతి నుండి మరియు ఇతర గ్రహాలు మరియు స్టార్ లైట్ (చిత్రం 2 చూడండి) నుండి కావచ్చు. గ్లోబులో ఈ భాగంలో ఉన్న కొన్ని దేశాల పేర్లు నువ్వు చెప్పగలవా? ఇప్పుడు అర్ధరాత్రి అయిన ఒక దేశం పేరు నువ్వు చెప్పగలవా
4. ఏ దేశాలలో ఇప్పుడే సూర్యోదయం అవుతున్నది మరియు ఏ దేశాలలో సూర్యాస్తమయం అవుతున్నదో నువ్వు గుర్తించగలవా?
5. ఉత్తర ధృవం నుంచి చూసినప్పుడు, భూమి అపసవ్య దిశలో భ్రమణం చేస్తుంది[4].దీనిని గుర్తుంచుకోవడానికి మీరు

3 ప్రతి రోజు సూర్యుడు తలమీద వస్తాడు కానీ సంవత్సరానికి రెండు సార్లు మాత్రమే ఉష్ణ మండల ప్రాంతంలో వస్తాడు మరియు ఉప ఉష్ణ మండల మరియు ధృవ ప్రాంతాలలో ఎన్నడూ రాడు.
4 గ్లోబుని అదే పద్ధతిలో కదలిస్తూ ఉండండి మరియు దక్షిణ ధృవం నుండి చూసినట్లైతే భూమి సవ్య దిశలో తిరుగుతున్నట్లు మీరు గమనిస్తారు.

కుడి చేతి బొటనవేలి సూత్రము ఉపయోగించవచ్చు. కుడి చేతి బొటనవేలి సూత్రము:మీ కుడి చేయి బొటన వేలిని ఉత్తర ధృవం వైపు ఉంచినప్పుడు, మీ కుడి చేయి మడిచిన వేళ్ళ దిశ భూమి యొక్క భ్రమణ దిశ లాగే




ఉంటుంది.

6. నిదానంగా గ్లోబుని పశ్చిమం నుండి తూర్పుకి భ్రమణం చేయండి మరియు తూర్పులో ఉన్న దేశాలు ఎలా ఉన్నాయి మరియు ఎక్కడ క్రమంగా పగలు రాత్రిగా మారుతున్నది మరియు పశ్చిమంలో ఉన్న దేశాలు పగలుకి మరియు వారికి పగలు ఎలా అయిందో చూడండి. ఒక పూర్తి భ్రమణం ఒక పూర్తి రోజు జరగడాన్ని సూచిస్తుంది.

ఈ కార్యకలాపం
మోంటీరో, వి., మహోశబ్దె, జి., బార్బ్యాయ్, పి. (2008) నుండి గ్రహింపబడినది.సూర్యుడు- భూమి ప్రయోగాలు:పగటి పూట ఖగోళశాస్త్రం కొరకు కార్యకలాప కార్డులు. నవనిర్మితి

---

**కార్యకలాపం 2: భూమి మరియు నక్షత్రాల యొక్క స్పష్టమైన చలనం (రోల్ ప్లే)**

**కార్యకలాపం 2ఎ: సూర్యుని యొక్క స్పష్టమైన చలనం**

*ప్రక్రియ:*

1. జంటలుగా, కనీసం కొన్ని అడుగుల దూరంలో నిలబడండి.
2. ఒక్కో జంటలో, ఎడమ వైపున ఉన్న విద్యార్థులు సూర్యుడుగా ఉంటారు మరియు కుడి వైపున ఉన్న విద్యార్థులు భూమిగా ఉంటారు.
3. సూర్యుడు మరియు భూమి పరస్పరం ఎదురెదురుగా ఉంటాయి. ఒక వ్యక్తిని, నీతు, భూమి పాత్ర నిర్వహిస్తున్న విద్యార్థి యొక్క ముక్కు పైన నిల్చున్నదని అనుకుందాము. ఇప్పుడు నీతుకు సమయం ఎంత అయింది?
4. భ్రమణ అక్షం నిలువు మరియు ఉత్తర ధృవం మీ తలపైన ఉన్నదని అనుకోండి. కుడి చేతి బొటనవేలి సూత్రం ఉపయోగించి భూమి భ్రమణ దిశను గుర్తించండి. నీతుకి తూర్పు మరియు పశ్చిమం గుర్తించండి (భూమి తూర్పు నుండి పశ్చిమానికి భ్రమణం చేస్తుందని గుర్తుంచుకోండి).
5. రెండు చేతులు కుడి మరియు ఎడమ లాగా పట్టుకోండి; కుడి చేయి పశ్చిమ భాగం వైపు మరియు ఎడమ చేయిని తూర్పు భాగం వైపు చూపుతూ ఉంచండి.
6. నిదానంగా పశ్చిమం నుండి తూర్పుకు తిప్పండి (కుడి నుండి ఎడమకు) మరియు తిప్పుతున్నప్పుడు సూర్యుడిని పరిశీలించండి.సూర్యుడు పశ్చిమ వైపుకు వెళ్లడాన్ని నీతు చూడగలదు. భూమి $90^0$ భ్రమణం చేసినప్పుడు, సూర్యుడు నీతుకి పశ్చిమ భాగంలో అస్తమిస్తాడు. ఇది నీతుకి సాయంత్రం (దాదాపు సాయంత్రం 6 గంటలు).

7. సూర్యుడికి వ్యతిరేక దిశలో నీతు ఉన్నప్పుడు భూమి ఇంకొక $90^0$ భ్రమణం చేసిందని అనుకుందాము; ఇది నీతుకి ఇప్పుడు అర్ధరాత్రి (ఉదయం 12 గంటలు) అవుతుంది.
8. మరొక పావు భాగం భ్రమణం చేసిన తరువాత, సూర్యుడు తూర్పు భాగంలో కనిపించడం ప్రారంభిస్తాడు. ఇది నీతుకి (దాదాపు ఉదయం 6 గంటలకి) తెల్లవారే సమయం.
9. చివరిగా, భూమి ఒక భ్రమణం పూర్తి చేసినప్పుడు, అప్పుడు నీతుకి మళ్లీ మధ్యాహ్నం (మధ్యాహ్నం 12 గంటలు) అవుతుంది.
10. భూమి ఇంకొన్ని భ్రమణాలు చేయనీయండి. ఈ సారి భూమిలో విభిన్న భాగాలలో ఇతర వ్యక్తులు– రేణు కుడి చెవి పక్క, లీలా ఎడమ చెవి పక్కన మరియు హీనా తల వెనుక వైపు ఉన్నారని అనుకుందాము.
11. ఇప్పుడు నీతుకి మధ్యాహ్నం అయినప్పుడు, రేణు, లీనా మరియు హీనా ఉన్న చోట సమయం ఎంత? క్రింది పట్టకను పూర్తి చేయండి.

| నీతు | రేణు | లీనా | హీనా |
|---|---|---|---|
| మధ్యాహ్నం | | అర్ధరాత్రి | |
| సాయంత్రం (సూర్యాస్తమయం) | | | తెల్లవారే సమయం (సూర్యోదయం) |
| | తెల్లవారే సమయం (సూర్యోదయం) | మధ్యాహ్నం | |
| | | సాయంత్రం (సూర్యాస్తమయం) | అర్ధరాత్రి |

క్రింది వీడియోని చూడండి

-----------------------------------------------------------------------------------------------------------------------

## కార్యకలాపం 2బి:నక్షత్రాల యొక్క స్పష్టమైన చలనం

*(గమనిక: ఈ కార్యకలాపం కార్యకలాపం 2ఎ యొక్క విస్తరణ; కావున సెటప్ అలాగే ఉంటుంది. ఈ రోల్ ప్లే కొరకు, మూడు సమూహాలను కలపండి మరియు 6 సమూహాలుగా చేయండి. ఒక్కో సమూహంలో, ఒక విద్యార్థి భూమిగా ఉంటారు, ఒకరు సూర్యుడిగా ఉంటాడు మరియు మిగిలిన విద్యార్థులు నక్షత్రాలుగా ఉంటారు. కార్యకలాపం 2aలో చేసిన దానికి కన్నా విభిన్న పాత్రలలో ఉండమని విద్యార్థులను అడగండి.*

**ప్రక్రియ:**

1. సూర్యుడు మరియు భూమి పరస్పరం ఎదురెదుగా నిలబడాలి. భూమి మరియు సూర్యుడి చుట్టూ కొద్ది దూరంలో నక్షత్రాలను (**చిత్రం 2 చూడండి**) నిలబడమని అడగండి.
2. ఈ సమయంలో, నీతుకి మధ్యాహ్నం (నోస్ దగ్గర ఉన్నవ్యక్తి) ఆమె ఎటువంటి నక్షత్రాలను చూడలేదు ఎందుకంటే సూర్యకాంతి వలన లేదా ఆమె దృష్టికి కనిపించవు.
3. భూమిని అపసవ్య దిశలో నిదానంగా భ్రమణం చేయమని మరియు సూర్యుడు నక్షత్రాలు మరియు పరిసరాల స్థితులను పరిశీలించమని అడగండి. నీతుకి సూర్యుడు అస్తమించాక, ఆమె తూర్పు భాగంలో నక్షత్రాలను చూడగలదు. చీకటి అవుతుండగా, ఆమె అంతటా నక్షత్రాలను చూడగలదు.
4. అర్ధరాత్రి, నక్షత్రాలు తూర్పు భాగంలో నీతు తలపైన ఉన్నాయి. సాయంత్రం తల పైన ఉన్న నక్షత్రాలు అస్తమిస్తున్నట్లు కనిపిస్తాయి మరియు ఇంకా నక్షత్రాలు తూర్పు భాగాన ఉదయిస్తాయి.
5. నీతుకి తెల్లవారే సమయం అయినప్పుడు, జెనిత్ వద్ద అర్ధరాత్రి ఉన్న నక్షత్రాలు అస్తమించునట్లు కనిపిస్తాయి.

తూర్పున  సూర్య కాంతి తీవ్రం అవుతుంది మరియు నిదానంగా, అన్ని నక్షత్రాలు కనిపించవు.



Figure 2: Apparent motion of the stars

6. భూమి యొక్క భ్రమణం వలన, నక్షత్రాలు కూడా తూర్పు నుండి పశ్చిమానికి సూర్యునిలాగా కదులుతున్నట్లు కనిపిస్తాయి. అన్ని ఖగోళ వస్తువులు ఈ పద్ధతిని అనుసరిస్తాయి.

క్రింది వీడియోని చూడండి

---

**కార్యకలాపం 2సి:ధృవ నక్షత్రం యొక్క నిశ్చల స్థితి**

*(గమనిక: క్రింది కార్యకలాపాన్ని విద్యార్థులు విడిగా ఒక పైకప్పు ఉన్న ప్రదేశంలో చేయాలి  తద్వారా వారు తల పైన ఒక స్థిరమైన బిందువుని పరిశీలించగలరు.)*

నక్షత్రాలు భూమి అంతా ఉన్నాయి మరియు తూర్పు నుండి పశ్చిమానికి పరస్పరం సమాంతర మార్గాలలో కదులుతున్నట్లు కనిపిస్తాయి. అయితే, భూమి యొక్క అక్ష దిశలో ఒక నక్షత్రం ఉన్నది. అది కదులుతున్నట్లు కనిపిస్తుందా?

***ప్రక్రియ:***

1. నిలబడండి మరియు ఒక చేయి నేరుగా పైకి ఉంచండి మరియు తల పైన స్థిరమైన బిందువును (ఉదాహరణకు, ఒక లైటు బల్బు లేదా ఒక సీలింగ్ ఫ్యాను) చూపుతూ ఉండండి.
2. మీరు భూమి అని ఊహించుకోండి మరియు అపసవ్య దిశలో భ్రమణం చేయండి. మీరు భ్రమణం చేస్తూ తల పైన బిందువును చూస్తూ ఉండండి.
3. కొన్ని భ్రమణాలు పూర్తి చేసిన తరువాత ఆపండి. ఖచ్చితంగా తలపైన ఉన్న బిందువు/వస్తువు, కదిలినట్లు అనిపించిదా?
4. ఉత్తర ధృవం పైన ఉన్న నక్షత్రం కదులుతున్నట్లు కనిపించదు, అందుకే దీనిని ధృవ నక్షత్రం అంటారు!

---

క్లిక్స్ (సిఇఐఎఐర్ ప్రాజెక్ట్,టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ కొరకు తయారు చేయబడినది) , తేదీ:24/07/2017
సంప్రదించండి:శీతల్ ఛోప్డె (sheetal.chopde@tiss.edu) లేదా షమిన్ పడల్కర్ (shamin.padalkar@tiss.edu)

# యూనిట్ 1:భూమి

## పాఠము 4: భూమి తన చుట్టూ తను తిరగడం

**పరిచయం**

మీరు క్రింది ప్రశ్నలకు జవాబు ఇవ్వగలరా:

1. సంవత్సరం అంటే ఏమిటి
2. ఒక సంవత్సరంలో ఎన్ని రోజులు ఉన్నాయి?

గత తరగతిలో, మనం భూమి యొక్క భ్రమణం గురించి చర్చించాము. భూమి తన అక్షం పరంగా భ్రమణం చేస్తుండగా, అది సూర్యుని చుట్టు కూడా కదులుతుంది. సూర్యుని చుట్టూ భూమి యొక్క చలనాన్ని 'చుట్టూ తిరగడం ' అంటారు. చుట్టూ తిరగడం అంటే దేని చుట్టూ అయినా ఒక కక్ష్యలో కదలడం అని అర్థం.

**భూమి యొక్క కక్ష్య:**

సూర్యుడి చుట్టూ తిరుగుతున్నప్పుడు, భూమి ఒక నిర్దిష్ట మార్గాన్ని అనుసరిస్తుంది; ఈ మార్గాన్నే భూమి యొక్క కక్ష్య అంటారు. భూమి సూర్యుడి చుట్టూ ఒక చుట్టు పూర్తి చేసినప్పుడు భూమి తన స్వంత అక్షం పరంగా 365 సార్ల కన్నా కొద్దిగా ఎక్కువగా తిరుగుతుంది. అంటే, ఒక్కో చుట్టు దాదాపు 365 రోజులు మరియు 5.56 గంటలు తీసుకుంటుంది. ఈ అవధిని ఏమంటారో నువ్వు ఊహించగలవా? మనం ఈ అవధిని ఒక సంవత్సరం అంటాము. భూమి పైన సంవత్సరం యొక్క నిడివి 365 రోజులు[5].

భూమి యొక్క కక్ష్య ఆకారం ఏమిటి?

భూమి కక్ష్య యొక్క ఆకారం స్వల్పంగా దీర్ఘ వృత్తంగా (పొడిగించిన వృత్తం లాగా ఒక దీర్ఘ వృత్తం ఉంటుంది) ఉంటుంది. కానీ ఈ దీర్ఘ వృత్తం అంత ఎక్కువగా పొడిగించి ఉండదు; కావున తేడాని సులువుగా కనుగొనలేము.

భూమి కక్ష్య ఎంత దీర్ఘ వృత్తంగా ఉన్నది?

సూర్యుడు మరియు భూమి మధ్య అత్యల్ప దూరం (పెరిహెలియాన్) 147,098,290 కిమీ మరియు సూర్యుడు మరియు భూమి మధ్య అత్యధిక దూరం (ఉఫెలియాన్) 152,098,232 కిమీ. ఈ రెండింటి మధ్య నిష్పత్తి 1.034 కన్నా తక్కువ. కావున భూమి యొక్క కక్ష్య దాదాపు వృత్తాకారంగా ఉంటుంది.

పొడిగించిన దీర్ఘ వృత్తారంలో ఒక కక్ష్యని మీరు చూసి ఉంటారు. ఒక కోణం నుంచి చూసినప్పుడు ఒక వృత్తం ఒక దీర్ఘ వృత్తంగా కనిపిస్తుంది. ఒక గాజు లేదా పలుచని రింగు తీసుకోండి మరియు దానిని విభిన్న కోణాల నుండి చూడండి (లేదా గీయడానికి ప్రయత్నించండి).పై నుండి చూసినప్పుడు అది ఖచ్చితమైన వృత్తంగా కనిపిస్తుంది, ఒక కోణంలో నుండి చూసినప్పుడు అది దీర్ఘ వృత్తంగా కనిపిస్తుంది మరియు మీరు ఖచ్చితంగా పక్కవైపు నుంచి చూస్తే అది ఒక గీతగా కనిపిస్తుంది. చాలా సార్లు భూమి యొక్క కక్ష్యని $90^0$ or $0^0$ కాకుండా (పై నుండి కాదు లేదా కక్ష్య యొక్క తలం లోపల నుండి కాదు) వేరే ఒక కోణంలో నుండి ఒకరు చూసినట్లు గీయబడుతుంది. కక్ష్య యొక్క తలం నుండి చూసినట్లైతే, అది ఒక గీతగా కనిపిస్తుంది (చిత్రం 1).

5 మిగిలిన 6 గంటలను మనం నాలుగు సంవత్సరాలకు కలుపుతాము మరియు ప్రతి నాలుగు సంవత్సరాలకు ఫిబ్రవరి నెలలో అదనంగా ఒక రోజు చేర్చుతాము. దీనినే లీపు సంవత్సరం అంటాము.




*చిత్రం 1: మూడు విభిన్న దృక్కోణాల నుండి సూర్యుడు-భూమి కుటుంబం*
*(ఎ: దీర్ఘ వృత్తం లోపలి నుండి చూసినపుడు, బి: ఉత్తర ధృవం నుండి చూసినపుడు, సి: వాలుగా చూసినపుడు)*

---

**కార్యకలాపం 1సూర్యుడి చుట్టూ భూమి తిరగడం (రోల్ ప్లే)**

***ప్రక్రియ:***

1. జంటలుగా, కనీసం కొన్ని అడుగుల దూరంలో నిలబడండి.
2. ఒక్కో జంటలో, ఎడమ వైపున ఉన్న విద్యార్థి సూర్యుడుగా ఉంటారు మరియు కుడి వైపున ఉన్న విద్యార్థి భూమిగా ఉంటారు.
3. సూర్యుడు మరియు భూమి పరస్పరం ఎదురెదురుగా ఉండాలి. భూమి పాత్ర నిర్వహిస్తున్న వ్యక్తి సూర్యుడు పాత్ర నిర్వహిస్తున్న విద్యార్థి యొక్క ముక్కు పైన నిల్చున్నాడని అనుకుందాము.
4. కుడి చేతి బొటన వేలి సూత్రం ఉపయోగించి భూమి భ్రమణ దిశను గుర్తించండి.
5. భూమి నిదానంగా ఒక భ్రమణం చేయాలి మరియు సూర్యుడు తిరుగుతుండగా పరిశీలించండి.(గత తరగతులలో మీరు చేసినట్లు)
6. ఇప్పుడు భూమి సూర్యుడి చుట్టూ భ్రమణం చేయకుండా తిరగాలి మరియు అసలు స్థానానికి తిరిగి రావాలి. భూమి చుట్టూ తిరిగే దిశ భూమి యొక్క భ్రమణ దశ లాగే ఉంటాయి (ఉత్తర ధృవం నుంచి చూసినప్పుడు అపసవ్య దిశ).
7. ఇప్పుడు ఒకే సారి భూమి భ్రమణం చేస్తూ మరియు తన చుట్టూ తిరగాలి. ఆదర్శంగా, ఒక చుట్టు తిరగడానికి భూమి 365 సార్లు భ్రమణం చేయాలి. దానికి చాలా సమయం పడుతుంది! ఈ లోగా, ఒక చుట్టు పూర్తి చేస్తుండగా కనీసం పది సార్లు భ్రమణం చేయడానికి ప్రయత్నించండి.

---

## ఋతువులు

క్రింది ప్రశ్నలకు మీరు జవాబు ఇవ్వగలవా?

1. 'ఋతువు'?
2. ఇండియాలో మనకు ఉండే ఋతువులు ఏవి?
3. వేసవి కాలం, వర్షాకాలం మరియు చలికాలం మధ్య బేధాలు వ్రాయండి.
4. భూమి పైన ఎక్కడైనా ఋతువులు (ప్రత్యేకంగా వేసవి కాలం మరియు చలికాలం) ఉంటాయా?
5. ఇండియాలో వేసవి కాలం ఉంటే ప్రపంచంలో ప్రతి చోట వేసవి కాలం ఉంటుందని అనుకున్నావా? లేదు అయితే, ప్రపంచంలోని విభిన్న ప్రాంతాలలో ఋతువులు వేరుగా ఎలా ఉంటాయి?
6. భూమి పైన మనకు ఋతువులు ఎందుకు ఉన్నాయి?

ఒక సంవత్సరంలో వాతావరణం, జీవావరణం మరియు పగటి సమయం పరిమాణంలో మార్పుల ద్వారా గుర్తించబడే భాగమే ఒక ఋతువు. ఇండియాలో సాధారణంగా సంవత్సరాన్ని మూడు ఋతువులుగా విభజిస్తాము: వేసవికాలం, వర్షాకాలం మరియు శీతాకాలం. సగటుగా, వేసవి కాలాలలో ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుంది మరియు శీతాకాలంలో తక్కువగా ఉంటుంది. వర్షాకాలంలో వర్షాలు వస్తాయి. వర్షాకాలం ఉష్ణ మండల ప్రాంతాలకు, ప్రత్యేకంగా దక్షిణ ఆసియాలకి (ఇండియా, పాకిస్తాన్, బాంగ్లాదేశ్ మొదలగు వాటికి) ప్రత్యేకమైనది మరియు దీని ఇంగ్లీషు పేరు 'మాన్‌సూన్' 'మౌసమ్' అనే హిందీ పదం నుండి గ్రహింపబడినది. వేసవి కాలం మరియు శీతా కాలం, అయినప్పటికీ, ప్రపంచం అంతా ఉంటుంది. మీరు నీటి వలయం గురించి మరియు వర్షాలు ఎలా కురుస్తాయో మీరు నేర్చుకునే ఉంటారు. ఇప్పుడు మనకు వేసవి కాలం మరియు శీతాకాలం ఎందుకు ఉన్నాయో నేర్చుకుందాము.

మనం కొనసాగడానికి ముందు, వేసవి కాలం మరియు శీతాకాలం ఎలా సంభవిస్తాయి అని ఆలోచిద్దాము. సంవత్సరంలో ఒక భాగంలో వేడిగా మరియు ఇంకొక భాగంలో ఎందుకు చల్లగా ఉంటుందో మీరు ఆలోచించారా?

ఇక్కడ రెండు కారణాలు ఉన్నాయి:

A. **పగలు మరియు రాత్రి వ్యవధిలో అంతరం:** వేసవి కాలంలో సూర్యుడు ముందుగానే ఉదయించి మరియు తరువాత ఆలస్యంగా అస్తమిస్తాడని, కానీ శీతాకాలంలో ఆలస్యంగా ఉదయించి మరియు త్వరగా అస్తమిస్తాడని మీరు గమనించారా? ప్రభావితంగా, మనకు శీతాకాలం కన్నా వేసవి కాలంలో ఎక్కువ సమయం సూర్యకాంతిని పొందుతాము. సూర్యుడు శీతాకాలంలో చిన్ని చాపమును మరియు వేసవి కాలంలో పెద్ద చాపమును అనుసరిస్తాడు (చిత్రం 2).




చిత్రం 2: కర్కాటక రేఖ పైన ఒక సంవత్సరంలో సూర్యుడి మార్గంలో మార్పులు

**కార్యకలాపం 2:ఒక సంవత్సరంలో సూర్యుడి మార్గంలో మార్పులు(ఊహ)**

**ప్రక్రియ**

1. మీ తరగతి గదిలో ఉత్తర, దక్షిణ, తూర్పు మరియు పశ్చిమ దిశలను కనుగొనండి.
2. తూర్పు నుండి పడమరకు మీ చేతిని కదిలించడం ద్వారా వివిధ కాలాలలో ఆకాశంలో సూర్యుని యొక్క స్పష్టమైన మార్గంను అనుకరించండి. మనం ఉత్తర అర్ధ గోళంలో ఉన్నాము కావున, సూర్యుడు ఎల్లప్పుడూ ధృవ రేఖకి దక్షిణం వైపుకు ఉంటాడు. సూర్యుడు కర్కాటక రేఖకి క్రింద రెండు సార్లు మాత్రమే తల పైన ఉంటాడు. కావున $23.5^0$ పైన ఏదైనా అక్షాంశం ఎల్లప్పుడూ జెనిత్‌కి దక్షిణంగా ఉంటుంది.

B. **సూర్య కాంతి తీవ్రతలో (బలం) మార్పు:** వేసవి కాలంలో, సూర్యుడు ఆకాశంలో మధ్యాహ్నం చాలా ఎత్తులో ఉన్నట్లు కనిపించడం మీరు గమనించి ఉండవచ్చు. శీతాకాలంలో, అయితే, సూర్యుడు మధ్యాహ్నంలో కూడా చాలా తక్కువగా ఉంటాడు (చిత్రం 2 చూడండి).సూర్యుడి యొక్క కిరణాలు ఉపరితలానికి లంబంగా ఉన్నప్పుడు తీవ్రత గరిష్టంగా ఉంటుంది. క్రింది ఉదాహరణ ఈ అంశాన్ని అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది. వర్షం పడుతున్నది మరియు ఒక డబ్బాలో మీరు వర్షపు నీటిని సేకరించాలని అనుకున్నారని అనుకుందాము. మీరు డబ్బాని ఎలా పట్టుకుంటారు? వర్షపాతానికి లంబంగా (చిత్రం 3ఎ) లేదా కొంత కోణంలోనా(చిత్రం 3బి)?మీరు డబ్బాని వర్షపాతానికి లంబంగా (చిత్రం 3ఎ లో చూపినట్లు) లంబంగా పట్టుకుంటే మీరు గరిష్ట మొత్తంలో నీటిని సేకరిస్తారు. కోణం తగ్గుతున్న కొద్దీ, సేకరించే నీటి మొత్తం తగ్గుతుంది. వర్షపాతానికి సమాంతర దిశలో (చిత్రం 3సి లో చూపినట్లు) మీరు డబ్బాని పట్టుకుంటే , నీరు సేకరించబడదు.




చిత్రం 3: తీవ్రత పతన కోణాన్ని బట్టి ఉంటుంది

ఇది సూర్య కిరణాలకు కూడా ఒకే లాగా ఉంటుంది. వేసవి కాలంలో, సూర్య కిరణాలు మరియు భూమి ఉపరితలం (నేల) మధ్య కోణం అధికంగా ఉంటే, భూమి యొక్క ఆ భాగంలో మరింత సూర్యకాంతి పడుతుంది. శీతాకాలంలో, సూర్య కిరణాలు మరియు భూమి ఉపరితలం (నేల) మధ్య కోణం అల్పంగా ఉంటే, భూమి యొక్క ఆ భాగంలో తక్కువ సూర్యకాంతి పడుతుంది.

అందుకే ఉష్ణోగ్రతలు వేసవి కాలంలో అధికంగా మరియు శీతాకాలంలో తక్కువగా ఉంటాయి. ఇప్పుడు సంవత్సర కాలంలో సూర్యుడి మార్గం ఎందుకు మారుతుంది?

భూమి భ్రమణం చేసే అక్షం 23.5 డిగ్రీలు వాలుతో వంపబడినది. అలా, భూమి యొక్క అక్షం భూమి యొక్క కక్ష్యా తలంతో 66.5 డిగ్రీలు కోణాన్ని చేస్తుంది. అది ధృవ నక్షత్రం దిశ వైపు ఉంటుందని, మీకు తెలిసినదే. ధృవ నక్షత్రం చాలా దూరంగా (433 కాంతి సంవత్సరాల కన్నా ఎక్కువ) ఉన్నది; కావున కక్ష్యలో ఎక్కడైనా అక్ష దిశ ఒకే లాగా ఉండిపోతుంది.




చిత్రం 4: భూమి యొక్క అక్షం తన కక్ష్యా తలానికి 66.50 కోణం చేస్తుంది.

ఉత్తర ధృవం సూర్యుడి (మరియు దక్షిణ ధృవం సూర్యుడి నుండి దూరంగా ఉన్నది) వైపు వాలుగా ఉన్నప్పుడు, అంటే, చిత్రంలో స్థితి బి వద్ద, సూర్య కిరణాలు కర్కాటక రేఖ పైన లంబంగా పడతాయి (చిత్రం 5 చూడండి). సూర్యకిరణాల యొక్క సంభవన కోణం దక్షిణ అర్ధ గోళంలో కంటే ఉత్తర అర్ధగోళంలో తక్కువగా ఉంటుంది(ట్రోపిక్ ఆఫ్ క్యాన్సర్ వద్ద $0^0$). ఇంకా, దక్షిణ అర్ధ గోళం కన్నా ఉత్తర అర్ధ గోళంలో పగలు ఎక్కువ సమయం ఉంటుంది. ఈ చివరి స్థితిలో, ఉత్తర అర్ధ గోళంలో పగలు చాలా ఎక్కువ సమయం సుమారుగా జూన్ 21 నాడు సంభవిస్తుంది మరియు 'జూన్ అయనాంతం (జూన్ సోల్‌స్టైస్)' అంటారు.

ఈ స్థితిలో (ఈ స్థితికి మూడు నెలల ముందు అంటే 20 మార్చ్ నుండి ఈ స్థితి తరువాత మూడు నెలలకు అంటే, 23 సెప్టెంబర్ వరకు) ఉత్తర అర్ధ గోళంలో పగలు సమయం 12 గంటల కన్నా ఎక్కువ ఉంటుంది. కావున, ఈ అవధిలో, ఉత్తర అర్ధ గోళంలో వేసవి కాలం మరియు దక్షిణ ధృవంలో శీతాకాలం ఉంటుంది.




**చిత్రం** 5:జూన్ ఆయనాంతం

దక్షిణ ధృవం సూర్యుడి వైపు వాలుగా ఉన్నప్పుడు మరియు ఉత్తర ధృవం సూర్యుడి నుండి దూరంగా ఉన్నప్పుడు (చిత్రం 4లో స్థితి ఎ) అలాగే ఉండే చిత్రాన్ని గీయండి. సూర్య కిరణాలు ఎక్కడ లంబంగా ఉంటాయి? ఈ చివరి స్థితిలో, దక్షిణ అర్ధ గోళంలో పగలు చాలా ఎక్కువ సమయం ఉన్నప్పుడు, సుమారుగా డిసెంబర్ 22 నాడు సంభవిస్తుంది మరియు 'డిసెంబర్ అయనాంతం (డిసెంబర్ సోల్‌స్టైస్)' అంటారు. 23 సెప్టెంబర్ నుండి 20 మార్చ్ వరకు మొత్తం సమయం, ఉత్తర అర్ధ గోళంలో పగలు 12 గంటల కన్నా తక్కువగా ఉంటుంది; కావున ఉత్తర ధృవంలో శీతాకాలం మరియు దక్షిణ ధృవంలో వేసవి కాలం అవుతుంది.

భూమి యొక్క కక్ష్యలో, రెండు స్థితులు ఉత్తర ధృవం గానీ లేదా దక్షిణ ధృవం గానీ సూర్యుడి వైపు వాలుగా ఉండవు. ఈ స్థితులలో, భూమి యొక్క భూ మధ్య రేఖ సూర్యుని కేంద్రం నుండి వెళుతుంది ( చిత్రం 5లో సూర్యుడు స్క్రీన్ ముందు ఉన్నాడని, మీ తల ఎడమ వైపు కాకుండా కుడి వైపు ఉన్నాడని ఊహించుకోండి6).ఈ రెండు స్థితులలో పగలు మరియు రాత్రి సమాన వ్యవధిలో (12 గంటలు) ఉంటాయి.ఈ రెండు రోజులు 20 మార్చ్ మరియు 23 సెప్టెంబర్ అని ఊహించవచ్చు; ఈ రెండు రోజులను 'విషవత్తులు' అంటారు

---

## రాత్రి ఆకాశంలో మార్పులు

గత పాఠములో, మనం నక్షత్రాలు, సూర్యుడు లాంటివి, రాత్రిలో తూర్పు నుండి పశ్చిమానికి కదులుతున్నట్లు కనిపిస్తాయి. రాత్రి 9 గంటలకి మనం చూసే ఆకాశం ఉదయం 4 గంటలకు చూసే ఆకాశం లాగా ఉండదు. సంవత్సరంలో రాత్రి ఆకాశం మారుతుందా? అవే నక్షత్రాలను మనం జనవరి మరియు జూన్ లో చూస్తామా? రాత్రి పూట ఆకాశం సంవత్సరంలో విభిన్న సమయాలలో విభిన్నంగా కనిపిస్తుందని మీ పరిశీలన నుండి మీరు తెలుసుకోగలరు. అది ఎందుకు జరుగుతుందో మనం చూద్దాము.

---

6 చిత్రం 5లో చూపినట్లు సూర్య కిరణాలు వస్తుంటే, అక్షం స్క్రీన్ యొక్క తలానికి లంబ తలం నుండి బయటికి వస్తుంది.

### కార్యకలాపం 3:సంవత్సరంలో రాత్రి ఆకాశంలో మార్పులు (రోల్ ప్లే)

**ప్రక్రియ:**

1. ఆరుగురు ఉన్న సమూహం ఏర్పరచండి. ఒకరు భూమి అవుతారు మరియు ఇంకొకరు సూర్యుడు అవుతారు. మిగిలిన నలుగురు నక్షత్రాలు అవుతారు మరియు సూర్యుడు- భూమి కుటుంబం చుట్టూ విభిన్న ప్రదేశాలలో చిత్రం 6లో చూపినట్లు నిలబడాలి.




చిత్రం 6: సంవత్సరంలో విభిన్న సమయాలలో రాత్రి ఆకాశం విభిన్నంగా ఉండటం మనం ఎందుకు చూస్తాము.

2. భూమి సూర్యుడికి ఎదురుగా ఉండాలి. **ముక్కు** నోస్ వద్ద ఉన్న వ్యక్తి, నీతు, ఏమి చూడగలదో చూద్దాము.
3. భూమి నిదానంగా ఒక భ్రమణం చేయాలి. ముందుగా నీతు సూర్యుడిని చూస్తుంది. అర్ధరాత్రి సమయంలో జెనిత్ వద్ద నక్షత్రం ఎ, తూర్పు భాగం నుండి ఉదయించడం మరియు పశ్చిమ భాగం పైన కూర్చున్నట్లు ఆమె చూస్తుంది.
4. భూమి తన చుట్టూ తాను తిరగడం ప్రారంభించాలి మరియు ఒక పావు భాగం పూర్తి చేసినప్పుడు ఆగాలి. ఇప్పుడు, భూమి మరొక భ్రమణం చేస్తుంది మరియు నక్షత్రాలను పరిశీలించండి మరియు నీతుకి ఏ నక్షత్రాలు కనిపిస్తాయో నమోదు చేయండి. అర్ధరాత్రి సమయంలో జెనిత్ వద్ద నక్షత్రాన్ని, నక్షత్రం ఎ పశ్చిమ భాగం నుండి అస్తమిస్తున్నట్లు మరియు నక్షత్రం సి తూర్పు భాగం నుండి ఉదయిస్తున్నట్లు నీతు చూస్తుంది.
5. ఇప్పుడు భూమి సూర్యుని చుట్టూ మరొక 90 డిగ్రీలు తిరగాలి. ఇప్పుడు, అర్ధరాత్రి సమయంలో జెనిత్ వద్ద నక్షత్రం సి, నక్షత్రం డి తూర్పు భాగం నుండి ఉదయిస్తున్నట్లు మరియు నక్షత్రం బి పశ్చిమ భాగం నుండి అస్తమిస్తున్నట్లు మరియు నీతు చూస్తుంది. ఆమె సూర్యుడికి వెనుక వైపు ఉన్నది కావున ఆమె నక్షత్రం ఎని అస్సలు చూడదు.
6. భూమి తిరగడం ముప్పావు భాగం పూర్తి చేసిన తరువాత ఇంకొక భ్రమణాన్ని నిర్వహించండి. ఇప్పుడు, అర్ధరాత్రి నీతు మళ్లీ నక్షత్రం ఎ, తూర్పు భాగం నుండి ఉదయించడం చూడగలదు.

అలా సంవత్సర సమయం అంతా అన్ని నక్షత్రాలు కనిపించవు. సంవత్సరంలో విభిన్న సమయాలలో విభిన్న నక్షత్రాలను మనం ఎందుకు చూస్తాము.

# యూనిట్ 2: చంద్రుడు

## పాఠము 1: చంద్రుని యొక్క చలనము

### పరిచయం

గత పాఠాలలో, భూమి సూర్యుని చుట్టూ ఒక భ్రమణం చేయడానికి పట్టే సమయం ఒక రోజు అని కాగా సూర్యుని చుట్టూ భూమి తిరగడాన్ని ఒక సంవత్సరం అని మనం నేర్చుకున్నాము. మనం సమయాన్ని కొలిచే ఇంకొక విధానం గురించి మీరు ఆలోచించగలరా?
మనం ఒక సంవత్సరాన్ని రెండు నెలలుగా విభజిస్తాము. ఒక నెలకు ఖగోళ పరమైన దృగ్విషయానికి ఏదైనా సంబంధం ఉన్నదా?
చాలా పురాతన సంస్కృతులలో సమయాన్ని కొలవడానికి చంద్రుని దశలను ఉపయోగించేవారు. చంద్రుడి వలయం నుండి 'నెల' అనే పదం వచ్చింది. పాత క్యాలెండర్లలో (ఉదా., చైత్రి పంచాగం,హిజ్రీ క్యాలెండర్) చాలా వాటిలో అమావాస్య నుండి తరువాత వరకు ఒక నెల అవుతుంది.

### చంద్రుడి యొక్క లక్షణాలు

చంద్రుడి గురించి నువ్వు ఏమి తెలుసుకోవాలని అనుకుంటున్నావు? నీవు తెలుసుకోవాలనుకున్న వాస్తవాలు అన్నిటినీ జాబితా చేయండి.

చంద్రుడి గురించి కొన్ని ముఖ్యమైన వాస్తవాలు ఇక్కడ ఉన్నాయి:

A. **చంద్రుడు భూమి యొక్క సహజ ఉపగ్రహము:** ఒక గ్రహము చుట్టూ భ్రమణం చేసే ఒక ఖగోళ వస్తువుని ఉపగ్రహము అంటారు. చంద్రుడు భూమి యొక్క ఏకైక సహజ ఉపగ్రహము.

B. **చంద్రుని ఉపరితం:** ఆకాశంలో సూర్యుడు అత్యంత ప్రకాశవంతమైనది. తరువాత ప్రకాశవంతమైనది చంద్రుడు. రాత్రి పూట ఆకాశంలో చంద్రుడు అత్యంత ప్రకాశవంతమైనప్పటికీ, అది స్వయంగా ప్రకాశించలేదు. అది సూర్యుడి నుండి కాంతిని పరావర్తనం చెందిస్తుంది. ఇది తెల్లగా ప్రకాశవంతంగా కనిపించినప్పటికీ, చంద్రుడి యొక్క ఉపరితలం భూమి కన్నా కొద్దిగా చీకటిగా ఉంటుంది.
చంద్రుడి పైన ఉన్న నల్లని మచ్చలు బిలాలు. అవి నక్షత్ర శకలాల ప్రభావం వలన ఏర్పడినాయి. ఈ బిలాలలో కొన్నింటిలో కాంతి క్రింది భాగానికి ఎన్నడూ చేరుకోదు. అందువలన, చంద్రుని యొక్క బిలాల లోపల చాలా చల్లగా ఉండవచ్చు. ఒక టెలిస్కోపు నుండి చంద్రుడిని చూసినప్పుడు ఇలా ఉంటుంది.

C. **ద్రవ్యరాశి మరియు గురుత్వాకర్షణ:** చంద్రుని ద్రవ్యరాశి ($7.342\times10^{22}$ కిగ్రా) భూమి ద్రవ్యరాశి ($5.97237\times10^{24}$ కిగ్రా కన్నా చాలా తక్కువ. మీరు నిష్పత్తిని లెక్కిస్తే, భూమి చంద్రుని ద్రవ్యరాశి కన్నా దాదాపు 80 రెట్లు ఉన్నదని మీరు కనుగొంటారు. ఒక వస్తువుకు ఉండే గురుత్వాకర్షణ శక్తి దాని ద్రవ్యరాశిని బట్టి ఉంటుంది. కావున చంద్రుని యొక్క గురుత్వాకర్షణ బలం భూమి కన్నా తక్కువ. చంద్రుని పైన, మీ బరువు భూమి పైన మీ బరువులో భాగం

ఉంటుంది. కావున చంద్రుడి పైన మీరు చాలా తేలికగా అనిపిస్తారు.



**చిత్రం** 1:భూమి నుండి చూసినప్పుడు పౌర్ణమి

**Image Credit: Image by Gregory H. Revera, CC BY-SA 3.0 Source: https://en.wikipedia.org/wiki/Moon#/media/File:FullMoon2010.jpg**

D. **వాతావరణం:** చంద్రుడి పైన వాతావరణం లేదు. ఎందుకో మీరు ఊహించగలరా? సరే, ఎందుకంటే భూమి యొక్క గురుత్వాకర్షణ శక్తి బలహీనము, తేలిక మూలకాల లాంటి వాయువులు కొట్టుకుపోయి నిజంగా వాతావరణం లేకుండా గట్టి రాళ్ళను ఉంచుతాయి.

చంద్రుడి ప్రకృతి దృశ్యం, పర్వతాలు మరియు బిలాలు, వేలకొలది సంవత్సరాల నుంచి మారలేదు ఎందుకంటే దానిని మార్చడానికి గాలి లేదు లేదా నీరు లేదు.

భూమి నుండి, ఆకాశం నీలంగా మరియు ప్రకాశవంతంగా కనిపిస్తుంది ఎందుకంటే గాలిలోని చిన్నని కణాల నుండి సూర్యకాంతి వెదజల్లబడుతుంది. అయితే, చంద్రుడి పైన, కాంతి వెదజల్లడానికి వాతావరణం లేదు కావున ఆకాశంలో సూర్యుడు కనిపించినప్పుడు కూడా ఆకాశం నల్లగా కనిపిస్తుంది. మరియు గాలి లేకపోవడం వలన, చంద్రుడిలో ధ్వని ఉండదు.

E. **స్పష్టమైన సైజు:** ఒక పౌర్ణమి రోజు నాడు, చంద్రుడు సూర్యుడి యొక్క సైజులో లాగా కనిపిస్తాడు (1 డిగ్రీ చుట్టూ కోణీయ సైజు)సూర్యుడు యొక్క వ్యాసము చంద్రుడు కన్నా దాదాపు 400 **రెట్లు** ఉన్నది. యాదృచ్ఛికంగా, సూర్యుడు చంద్రుడి నుండి దాదాపు 400 రెట్ల దూరంలో ఉన్నాడు.అందుకే అవి ఒకే సైజులో ఉన్నట్లు కనిపిస్తాయి. మానవులు బొమ్మలు లాగా కనిపించేంత దూరంలో ఉన్నాయి.

చంద్రుడి పైన మీరు ఎలా అనుకుంటారో ఒక క్షణం ఊహించుకోండి. మీరు చీకటిగా ఉన్న, గరుకు తలం పైన, చీకటి ఆకాశం క్రింద ఉన్నారు మరియు చుట్టూ అంతా నిశ్శబ్దంగా ఉన్నది. గాలి లేదు, నీళ్లు లేవు, చెట్లు లేవు మరియు జీవం లేదు

మరియు మీరు భూమి పైన ఎగిరే దాని కన్నా 6 రెట్లు ఎక్కువ ఎత్తు ఎగరవచ్చు. చంద్రుడి ఉపరితలాన్ని సమీపంగా చూడండి.

అపోలో 11 మిషన్ సమయంలో వ్యోమగామి బజ్ ఆల్డ్రిన్ యొక్క ఫోటోగ్రాఫ్ ఇక్కడ ఉన్నది. ఈ ఫోటోని నీల్ ఆమ్‌స్ట్రాంగ్ తీసారు.



**చిత్రం** : చంద్రుడి పైన అపోలో 11 మిషన్ సమయంలో ఒక వ్యోమగామి (బుజ్ ఆల్డ్రిన్) (క్రెడిట్: ఎన్ఎఎస్ఎ ఇమేజ్ గ్యాలరీ)

## చంద్రుని యొక్క చలనము

భూమి చుట్టూ చంద్రుడు భ్రమణం చేస్తాడని మీకు తెలుసు. ఇది తన స్వంత అక్షం పరంగా భ్రమణం చేస్తూ భూమి చుట్టూ భ్రమణం చేస్తుంది. దీని భ్రమణం మరియు చుట్టూ తిరగడం భూమి యొక్క భ్రమణ దిశ లాగే ఉంటాయి (ఉత్తర ధృవం నుంచి చూసినప్పుడు అపసవ్య దిశ). మీరు దీనిని కుడి చేతి బొటన వేలు సూత్రం ప్రకారం కనుగొనవచ్చు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, చంద్రుడు భూమి చుట్టూ తిరగటానికి పట్టే సమయాన్ని తనకి తాను భ్రమణం చేయడానికి అదే సమయాన్ని తీసుకుంటుంది. ఈ చలనము ఎలా ఉంటుందో మనం చూద్దాము.

### కార్యకలాపం 1భూమి చుట్టూ చంద్రుడి చలనము (రోల్ ప్లే)

**ప్రక్రియ**

1. జంటలుగా, కనీసం కొన్ని అడుగుల దూరంలో నిలబడండి.
2. ఒక్కో జంటలో, ఎడమ వైపున ఉన్న విద్యార్థులు భూమిగా ఉంటారు మరియు కుడి వైపున ఉన్న విద్యార్థులు చంద్రుడిగా ఉంటారు. చంద్రుడు మరియు భూమి పరస్పరం ఎదురెదురుగా ఉండాలి.
3. **భ్రమణం మాత్రమే:** ముందుగా, చంద్రుడు నిదానంగా ఒక భ్రమణం చేయాలి. నీతు (నోస్ దగ్గర **ఉన్న** న్నవ్యక్తి) చంద్రుడిని అన్ని వైపులా (ముందు మరియు వెనుక) చూడగలరా?
4. **తన చుట్టూ తిరగడం మాత్రమే:** ఇప్పుడు చంద్రుడు తన చుట్టూ తాను తిరగకుండా భూమి చుట్టూ ఒక భ్రమణం చేయాలి. చంద్రుడు తను ముఖాన్ని అదే దిశలో ఉంచాలి. భూమి చంద్రుడి యొక్క అన్ని వైపులు (ముందు మరియు వెనుక) చూడగలరా?
5. **భ్రమణం + తన చుట్టూ తిరగడం:** ఒకే సారి ఒక వ్యక్తి ఒక భ్రమణం మరియు తను చుట్టూ తిరగడం పూర్తి చేయాలి. ఈ చలనాన్ని 4 భాగాలుగా విభజించండి. ప్రతి భాగంలో చంద్రుడు ఖచ్చితంగా $90^0$ భ్రమణం చేయాలి. భూమి చంద్రుడి యొక్క అన్ని వైపులు (ముందు మరియు వెనుక) చూడగలరా?
6. మరి కొన్ని భ్రమణాలు నిర్వహించండి. భూమి నుండి చంద్రుడి యొక్క ముఖం మాత్రమే కనపడుతుందని గమనించండి.

మీరు చంద్రుడి యొక్క ముఖం మాత్రమే ఎందుకు చూస్తున్నారో వివరించడానికి ఒక చిత్రం గీస్తారా?
చంద్రుడి యొక్క మధ్య భాగంలో మనకు కనిపించేటట్లు ఒక జెండాని మనం ఉంచామని అనుకుందాము. చంద్రుడు తన భ్రమణంలో ఒక భాగం పూర్తి చేసే సమయానికి, దానిని $90^0$ భ్రమణం చేద్దాము తద్వారా జెండా కనిపించే భాగంలో మధ్యలో ఉంటుంది (చిత్రం 3 చూడండి).చంద్రుడు ఈ పద్ధతిలో తన చలనాన్ని కొనసాగుతాడు మరియు జెండా భూమి

వైపు చూపిస్తూ ఉండిపోతుంది.




చిత్రం 3:చంద్రుని యొక్క చలనము.

చంద్రుడు ఒక భ్రమణం (మరియు తన చుట్టూ తాను తిరగడానికి) పూర్తి చేయడానికి 27.3 రోజులు పడుతుంది. అంటే చంద్రుడు ఒక భ్రమణం పూర్తి చేయడానికి భూమి 27 సార్లు భ్రమణం చేయాలి అని అర్థం.

చిత్రం 1 లో చూపబడిన చంద్రుడు భూమి నుండి మనం ఎల్లప్పుడు చూసేది చంద్రుడి యొక్క పక్క వైపు నుంచి చూస్తాము. చిత్రం 4 చంద్రుడి ఒక్క ఇంకొక వైపు యొక్క ఫోటోగ్రాఫ్ (భూమి నుండి మనం ఎన్నడూ చాడని వైపు)



**చిత్రం 4:** చంద్రుడి యొక్క ఇంకొక వైపు

## సూర్యుడు-భూమి-చంద్రుడు కుటుంబం

సూర్యుడి చుట్టూ భూమి భ్రమణం చేస్తుందని మనకు తెలుసు. ఇంకా, భూమి చుట్టూ చంద్రుడు భ్రమణం చేస్తాడు. చంద్రుడి యొక్క భ్రమణ సమయం 27 రోజుల కన్నా ఎక్కువ అని మీకు తెలుసు. ఒక సంవత్సరంలో చంద్రుడు భూమి చుట్టూ ఎన్ని భ్రమణాలు పూర్తి చేస్తాడు?

## కార్యకలాపం 2: సూర్యుడు-భూమి-చంద్రుడు కుటుంబం (రోల్ ప్లే)

**ప్రక్రియ**

1. ముగ్గురు ఉన్న సమూహాలు ఏర్పరచండి. ఒక్కో సమూహంలో, ఒక విద్యార్థి సూర్యుడిగా, ఇంకొకరు భూమిగా మరియు మూడవ వ్యక్తి చంద్రుడిగా అవుతారు. సూర్యుడు మరియు భూమి మరియు వారి మధ్య నుండి చంద్రుడు వెళ్ళేట్లు మధ్య కొంత దూరాన్ని ఉంచండి
2. సూర్యుని చుట్టూ భూమి నిదానంగా నిదానంగా తన చుట్టూ తాను తిరగాలి (కొన్ని సార్లు భ్రమణం చేస్తూ మరియు చుట్టూ తిరగడానికి కష్టంగా ఉంటే మీరు ఆపవచ్చు).
3. అదే సమయంలో, భూమి చుట్టూ చంద్రుడు తిరగడం ప్రారంభించాలి.
4. సూర్యుడి చుట్టూ భూమి తిరిగే సమయంలో చంద్రుడు 12 భ్రమణాలు పూర్తి చేయునట్లు మీ వేగాలు సవరించడానికి ప్రయత్నించండి.

మీరు దీనిని ఏక చిత్రంలో గీయగలరా? సూర్యుడు **-భూమి-** చంద్రుడు కుటుంబం చిత్రం 5లో చూపబడినది.




చిత్రం 5: సూర్యుడు-భూమి-చంద్రుడు కుటుంబం

# యూనిట్ 2: చంద్రుడు

## పాఠము 2: చంద్రుడు మరియు గ్రహణాలు

### పరిచయం

గత పాఠంలో, మీరు చంద్రుడు భూమి చుట్టూ భ్రమణం చేస్తుందని మరియు చుట్టూ తిరుగుతుందని మనం నేర్చుకున్నాము. దీని భ్రమణ అవధి మరియు కక్ష్యా అవధి (ఒక చుట్టు పూర్తి చేయడానికి పట్టే సమయం) ఒకటే, అందుకే మనం చంద్రుడి ముఖాన్ని మాత్రమే చూస్తాము.

చంద్రుడి యొక్క ఆకారం ప్రతి రోజు ఒకే లాగ ఉండదని మీరు తప్పక గమనించి ఉంటారు. ఇది ఎలా మారుతుంది? చంద్రుడి యొక్క విభిన్న ఆకారాలు గీయండి. ప్రతి రోజూ చంద్రుడు మారుతున్న అదే క్రమంలో దాని ఆకారాలను గీయడానికి ప్రయత్నించండి.

ఒక నిర్దిష్ట రోజులో, చంద్రుడు అస్సలు కనిపించడని మీరు గమనించి ఉంటారు. దీనినే అమావాస్య అంటారు. తరువాత రోజు నెలవంక కనిపిస్తుంది. అది ప్రతి రోజూ పెద్దగా అవుతుంది మరియు ఎనిమిదవ రోజు నాడు అర్ధ చంద్రునిగా కనిపిస్తుంది. అది ఇంకా పెద్దగా అవుతుంది మరియు ఇంకొక ఏడు రోజుల తరువాత మీరు పౌర్ణమిని చూస్తారు. చంద్రుడి యొక్క ఆకారంలో అమావాస్య నుండి పౌర్ణమికి మార్పుని చంద్రుడు వృద్ధి చెందడం అంటారు.

తరువాత, వ్యతిరేక క్రమంలో, చంద్రుడు చిన్నగా అవుతాడు. మనం ఒక గిబ్బస్ (పూర్తి కన్నా తక్కువ కానీ సగం కన్నా ఎక్కువ) చంద్రుడిని ఏడు రోజుల పాటు చూస్తాము, తరువాత మనం అర్ధ చంద్రుడిని ఎనిమిదవ రోజు చూస్తాము. తరువాత నెలవంక చిన్నగా అవడం మరియు ఇంకొక 7 రోజులకు చిన్నగా అయి, చివరిగా ఒక రోజు ఆకాశంలో చంద్రుడు లేకుండా ఉంటుంది. చంద్రుడి యొక్క ఆకారంలో పౌర్ణమి నుండి అమావాస్యకి మార్పుని చంద్రుడు క్షీణించడం అంటారు.

చంద్రుడు యొక్క విభిన్న రకాలను చంద్రుడి యొక్క దశలు అని అంటారు. ఖచ్చితంగా, చంద్రుడిలో తన ఆకారం నిజంగా మార్పు ఉండదు! అయితే చంద్రుడి యొక్క ఆకారం మారినట్లు ఎందుకు కనిపిస్తుంది?

చంద్రుడు, స్వయం ప్రకాశం కాదని మీకు తెలుసు. ఇది సూర్యకాంతిని పరావర్తనం చేస్తుంది కావున ఇది మెరుస్తుంది. ఏదైనా ఇవ్వబడిన సమయంలో చంద్రుడిలో ఎంత భాగం వెలుతురుగా ఉంటుంది? భూమి లాగే, చంద్రుడిలో సగ భాగం ఎల్లప్పుడూ సూర్య కాంతి వెలుగుతో ఉంటుంది (చిత్రం 1) భూమి నుండి ఎంత భాగం వెలుతురుగా ఉన్నదో దానిని బట్టి చంద్రుడి దశ ఉంటుంది. దీనిని ఒక కార్యకలాపంతో చూడటానికి ప్రయత్నిద్దాము.




చిత్రం 1: ఇవ్వబడిన సమయంలో చంద్రుడిలో సగం భాగం మాత్రమే వెలుతురుగా ఉన్నది

## కార్యకలాపం 1 చంద్రుని యొక్క దిశలు

### *కార్యకలాపం 1ఎ:చంద్రుని యొక్క  దిశలు (నమూనా)*

***గమనిక**: ఈ ప్రయోగాన్ని చీకటి గదిలో చేయాల్సి ఉంటుంది.*

**మెటీరియల్ :** చిన్న గోళాకార వస్తువు(ఒక బంతి లేదా ఒక నిమ్మకాయ), గట్టి కర్ర లేదా సైకిల్ స్పోక్, టార్చ్ లైట్/బల్బు

<u>ప్రక్రియ</u>

1. బంతిని కర్రకి గట్టిగా అతికించండి. ఈ బంతి ఒక చంద్రుడిగా ఉంటుంది.
2. ఇప్పుడు మీ చేయి చాచండి, చేయిని భుజం ఎత్తు వరకు తీసుకురండి మరియు మీ చుట్టూ బంతిని కదపండి. (కుడి చేతి నియమం ప్రకారం భ్రమణం చేయాలని గుర్తుంచుకోండి!) చంద్రుడి యొక్క ఒక భాగం మాత్రమే కనిపిస్తుంది. భూమి నుండి చంద్రుడు ఇలా కనిపిస్తుంది. కావున మీ తల భూమి అవుతుంది.
3. ఇప్పుడు మీ స్నేహితుడిని దాదాపు 2 మీటర్ల దూరంలో నిలబడమని మరియు టార్చిని మీ వైపు వెలిగించమని అడగండి. ఇవి సూర్య కిరణాలు <u>**అవుతాయి**</u>.
4. మళ్ళీ చంద్రుడు భూమి మరియు సూర్యుడి మధ్య ఉండేట్లు మీ చేయిని చాచండి. వెలుతురు ఉన్న చంద్రుడి భాగం దేనినైనా మీరు చూస్తారా1[7]?లేదు! ఇది అమావాస్య యొక్క స్థితి.
5. ఇక్కడ నుండి, అపసవ్య దిశలో భ్రమణం ప్రారంభించి ఒక పూర్తి చుట్టు తిప్పండి మరియు మీరు ఏమి చూసారో పరిశీలించండి.
    I. కొద్దిగా భ్రమణం చేసిన తరువాత చంద్రుడిలో కొంచెం వెలుతురుగా ఉన్న భాగం కనిపిస్తుంది. దీని ఆకారాన్ని గమనించండి. ఇది ఒక నెల వంక లాగే ఉన్నదా? అసలు స్థితి నుండి మీరు $90^0$ భ్రమణం చేయడం కొనసాగిస్తుండగా నెలవంక పెద్దగా అవుతుంది.
    II. $90^0$ వద్ద మీరు సగం వెలుతురుగా ఉన్న భాగాన్ని చూడగలరు. ఇది అర్ధం చంద్రుడి కొరకు స్థితి.
    III. మీ భ్రమణాన్ని కొనసాగించండి మరియు చంద్రుడి సగం కన్నా ఎక్కువ వెలుతురు భాగాన్ని మీరు చూస్తారు. ఈ ఆకారం గిబ్బస్ చంద్రుడి లాగే ఉంటుంది మరియు మీ భ్రమణాన్ని ఇంకొక 900 మీరు పూర్తి చేస్తుండగా అది పెద్దగా అవుతుంది.
    IV. చంద్రుడు సూర్యుడికి (టార్చ్) ఖచ్చితంగా వ్యతిరేక వైపు ఉన్నప్పుడు, మీరు మొత్తం అర్ధ గోళం వెలుతురుగా ఉండటం మీరు చూస్తారు.(మీ తల ఈ టార్చ్ లైటుని అడ్డుకుంటే, చంద్రుడిని మీ తల కన్నా కొంచెం ఎత్తులో కదపండి).ఇది పౌర్ణమి యొక్క స్థితి. ఇది చంద్రుడు వృద్ధి చెందడం పూర్తవుతుంది.
    V. మీ భ్రమణాన్ని కొనసాగించండి మరియు మీరు గిబ్బస్ చంద్రుడిని మళ్లీ చూస్తారు మరియు మీరు

---

7 మనం పాఠం 1లో ఇప్పటికే చర్చించినట్లు, భూమి పైన వాతావారణం నుండి వ్యాపించబడిన వెలుగు ఉంటుంది, కావున చీకటి గదిలో కూడా నేరుగా వెలుతురు లేనప్పటికీ మీరు చంద్రుడిలో భాగాన్ని మీరు చూడగలరు. కానీ అంతరిక్షంలో, వ్యాపించడానికి వాతావరణం ఉండదు కావున చంద్రుడు యొక్క చీకటి భాగం పూర్తిగా కనిపించదు.

ఇంకొక $90^0$ భ్రమణం చేసినప్పుడు అది ఇంకా చిన్నగా అవుతుంది..

VI. $90^0$ వద్ద మీరు మళ్ళీ అర్ధ చంద్రుడిని చూస్తారు. కానీ ఇది అర్ధ చంద్రుడు క్షీణించడం. ఈ సారి, గతంలో చూసిన దాని కన్నా ఒక విభిన్న మైన అర్ధ భాగం కనిపించడం మీరు చూస్తారు (ఎడమ అర్ధ భాగం చంద్రుడు వృద్ధి సమయంలో వెలుతురు ఉన్నది మరియు ఈ సారి, కుడి అర్ధ భాగం వెలుతురుగా ఉన్నది.

VII. మీ భ్రమణాన్ని కొనసాగించండి మరియు నెలవంక చిన్నగా మరియు చిన్నగా అవడం చూడగలరు.

VIII. మీరు భ్రమణం పూర్తి చేసినప్పుడు, వెలుతురుగా ఉన్న భాగం ఏదీ మళ్ళీ కనిపించదు. మీరు తిరిగి అమావాస్య స్థితికి వచ్చారు!

---

**లేదా**

**కార్యకలాపం 1బి: చంద్రుడి దిశలు (రోల్ ప్లే)**

***గమనిక:*** *సూర్యుడు ఆకాశం కన్నా తక్కువ ఎత్తులో ఉన్నప్పుడు, అంటే, ఉదయం (దాదాపు 9 గంటలు) లేదా సాయంత్రం (4 గంటలు) రోల్ ప్లే చేసినప్పుడు ఉత్తమంగా పనిచేస్తుంది.*
*మీరు దీనిని లోపల చేస్తుంటే, కాంతి ఒక వైపు నుండి వచ్చేట్లు నిశ్చయపరచండి; గోడకు ఉన్న కిటికీలు మాత్రమే తెరచి గానీ లేదా కాంతి వనరుని (ఉదా. ఒక ప్రొజెక్టర్) ఒక వైపున ఉంచి గానీ చేయండి.*

***ప్రక్రియ:***

1. జంటలుగా, కనీసం కొన్ని అడుగుల దూరంలో నిలబడండి.
2. ఒక్కో జంటలో, ఎడమ వైపున ఉన్న విద్యార్థులు భూమిగా ఉంటారు మరియు కుడి వైపున ఉన్న విద్యార్థులు చంద్రుడిగా ఉంటారు.
3. చంద్రుడు భూమి మరియు కాంతి వనరు (సూర్యుడి) మధ్య నిలబడాలి. చంద్రుడి ముఖం పైన నేరుగా ఇంకేదైనా కాంతి ఉన్నదా? లేదు! తమ తల వెనుక భాగం వెలుతురుగా ఉండాలి, కానీ భూమి నుంచి కనపడకూడదు.
4. మీరు గత తరగతిలో చేసినట్లు, చంద్రుడు నిదానంగా భ్రమణం చేయాలి మరియు భూమి చుట్టూ తిరగాలి.
5. చంద్రుడి ముఖంలో ఎంత భాగం వెలుతురుగా ఉన్నదో భూమి జాగ్రత్తగా పరిశీలించాలి. చంద్రుడు భ్రమణం చేయటం ప్రారంభించగా, భూమి తన ఎడమ బుగ్గ పైన పడటం, ఒక నెలవంక లాగా ప్రారంభమవుతుంది మరియు క్రమంగా పెద్దగా అవుతుంది.
6. చంద్రుడు తను తిరగడంలో పావు భాగం పూర్తి చేసినప్పుడు (ఆగండి మరియు భూమిని చూడనీయండి), ఖచ్చితంగా చంద్రుడు యొక్క సగ భాగం వెలుతురుతో ఉండాలి.(చంద్రుడు సగ భాగం వెలుతురుగా ఉండి, సగ భాగం భూమికి కనిపిస్తూ (తలలో వెలుతురు భాగం) భూమి నుండి కనిపించదు.)
7. చంద్రుడు తన చుట్టూ తిరుగుతూ ఉండగా, సగం కన్నా ఎక్కువగా ఉండి, గిబ్బస్ చంద్రుడి లాగా ఉంటుంది. ఇది చంద్రుడు ఇంకొక $90^0$ చుట్టూ తిరిగే వరకు పెద్దగా మరియు పెద్దగా అవుతుంది.
8. చంద్రుడు ఖచ్చితంగా భూమికి ఎదురుగా ఉన్నప్పుడు, పూర్తి ముఖం వెలుతురుగా (ఆమె కాంతిని అడ్డుకుంటుంటే భూమి కొద్దిగా వంగాలి) ఉంటుంది. ఇది పౌర్ణమి యొక్క స్థితి. ఇది చంద్రుడు వృద్ధి చెందడం పూర్తిచేస్తుంది.
9. చంద్రుడు తన చుట్టూ తిరగడం కొనసాగుతుండగా ముఖంలో వెలుతురు భాగం చిన్నగా అవడం ప్రారంభమయి, గిబ్బస్ లాగా ఉంటుంది.
10. చంద్రుడు మరొక $90^0$ చుట్టూ తిరిగినప్పుడు (తను పూర్తి తిరగడంలో ముప్పావు భాగం), దాని ముఖం సగం భాగం వెలుతురుగా ఉండటం మీరు చూస్తారు. ఈ సారి, గతంలో చూసిన దాని కన్నా ఒక విభిన్న మైన అర్ధ భాగం కనిపించడం మీరు చూస్తారు (చంద్రుడి ఎడమ వృద్ధి అర్ధ సమయంలో వెలుతురు ఉన్నది మరియు ఈ సారి, కుడి బుగ్గ వెలుతురుగా ఉన్నది.
11. తన భ్రమణంలో చివరి పావు భాగంలో చంద్రుడు కొనసాగుతుండగా, మీరు సగం కన్నా ఎక్కువ ముఖం వెలుతురుగా ఉండి, నెలవంక లాగా ఉంటుంది మరియు నెలవంక చిన్నగా మరియు చిన్నగా అవడం మీరు

చూస్తారు.

12. చివరిగా, చంద్రుడు ఒక చుట్టు పూర్తి చేసినప్పుడు, మనం తిరిగి ముఖం పైన వెలుతురు లేని అమావాస్య స్థితిలోకి వస్తాము. ఇది చంద్రుడు వృద్ధి క్షీణించడం పూర్తి అవుతుంది.

మీరు నేర్చుకున్నది గీయగలరా? మీ రెఫరెన్సు కోసం చిత్రం 2 చూడండి. ఇది ఉత్తర ధృవం నుండి భూమి- చంద్రుడి కుటుంబాన్ని చూపుతుంది. తన కక్ష్యలో చంద్రుడు ఎనిమిది స్థితులలో చూపబడినది. ఇవ్వబడిన సమయంలో చంద్రుడిలో సగం భాగం మాత్రమే వెలుతురుగా ఉన్నదని గమనించవచ్చు. చంద్రుడి పక్కనున్న చిత్రం, కక్ష్య వెలుపల చంద్రుడు ఆ స్థితిలో ఉన్నప్పుడు భూమి నుండి చంద్రుడు ఎలా కనిపిస్తుందో చూపుతుంది.




**చిత్రం 2: చంద్రుడి యొక్క దశల వివరణ**

అమావాస్య నుండి అమావాస్యకు ఒక దశ వలయం పూర్తి అవుతుంది.(మీరు పౌర్ణమి నుండి పౌర్ణమికి లేదా ఏదైనా ఇతర దశ నుండి అదే దశకు లెక్కించవచ్చు).ఒక దశ పూర్తి చేయడానికి ఇది 29½ రోజులు పడుతుంది, అందుకే, చాలా పురాతన క్యాలెండర్లలో, ఒక నెలలో 30 రోజులు ఉన్నాయి. ఇండియన్ క్యాలెండర్లలో దశ వలయాన్ని బట్టి నెలని నిర్వచిస్తాయి, ప్రతి రోజు (తిథి) చంద్రుడి ఒక్క దశకు అనురూపంగా తెలుపబడుతుంది. ఉదాహరణకు, ఈ రోజు (నేను ఈ పాఠం వ్రాస్తున్నప్పుడు) ఇది శ్రావణ మాసంలో శుక్ల చతుర్దశి (వృద్ధిచెందుటలో 14వ రోజు) మరియు శ్రావణ మాసంలో పౌర్ణి నాడు, నేను రక్షా బంధన్ జరుపుకుంటాను(రాఖీ పూర్ణిమ, ఝులన్ పూర్ణిమ, నరాలి పూర్ణిమ, సలనో జనాయ్ పూర్ణిమ లేదా రిషితర్పణి అని కూడా ఇండియాలో విభిన్న ప్రాంతాలలో అంటారు).ఇండియాలో జరుపుకునే చాలా పండగలు చంద్రుడి యొక్క విభిన్న దశలను బట్టి ఉన్నాయి. అట్టి పండుగలను మీరు కనుగొని మరియు మీ నోట్ బుక్ లో వ్రాస్తారా?

మీకు ఈ రోజు తిథి ఏమిటో కనుగొనండి.

------------------------------------------------------------------------------------------------------------------------

## గ్రహణములు

మనం కార్యకలాపం 1 చేస్తుండగా, మీరు చంద్రుడి నమూనాని మీ తల పైకి కొంచెం ఎత్తుగా పట్టుకోవడం లేదా సూర్యుడి నుండి కాంతిని అడ్డుకోకుండా కొద్దిగా వంగడం గుర్తుండవచ్చు. భూమి సూర్య కాంతిని అడ్డుకుంటుందా లేదా అడ్డుకోదా? అది అడ్డుకుంటే, మనం పౌర్ణమిని ఎలా చూస్తాము?

సరే, చాలా సమయం ఇది కాంతిని అడ్డుకోదు ఎందుకంటే చంద్రుడి కక్ష్య భూమి యొక్క కక్ష్యా తలంలో లేదు. చంద్రుడి కక్ష్యా తలం భూమి యొక్క కక్ష్యా తలంతో $5^0$ కోణం చేస్తుంది. చిత్రం 3 భూమి- చంద్రుడు- చంద్ర కుటుంబం యొక్క వాలుగా ఉన్న వీక్షణని చూపుతుంది. స్థితి ఎ వద్ద భూమి చూపబడినది మరియు చంద్రుడి యొక్క కక్ష్య యొక్క రెండు స్నాప్ షాట్స్ ఎ మరియు బి వద్ద చూపబడినాయి (స్పష్టత కొరకు భూమి స్థితి బి వద్ద చూపబడలేదు) ఏదైనా ఇవ్వబడిన సమయంలో చంద్రుడి ఒక్క కక్ష్య $5^0$ కోణం చేస్తుందని, మీరు చూస్తారు.కావున చంద్రుడు మరియు సూర్యుడు భూమికి ఒక వైపున ఉన్నప్పటికీ లేదా భూమికి ఖచ్చితంగా ఇరువైపులా ఉన్నప్పటికీ సూర్యుడు- భూమి రేఖ మరియు భూమి- చంద్రుడి రేఖ మధ్య కోణం 0 మరియు $5^0$ మధ్య మారవచ్చు. ఒక కార్యకలాపంతో దీనిని మరింత అర్థం చేసుకుందాము.

### కార్యకలాపం 2:చంద్రుడి యొక్క వాలుగా ఉన్న కక్ష్య (ఊహ)

*<u>ప్రక్రియ</u>*

1. భూమి మీ తల అని ఊహించుకోండి. సూర్య కిరణాలు వస్తున్న దిశ నుండి దిశలలో ఒక దానిని స్థిరంగా ఉంచండి.
2. భూమి చుట్టూ చంద్రుడి కక్ష్యని మీ చాచిన చేయి ఉపయోగించి గీయండి. మీరు దీనిని చాలా విధాలుగా చేయవచ్చు.
   I. చంద్రుడు మరియు సూర్యుడు భూమికి ఒకే వైపులో ఉన్నప్పుడు (స్థితి ఎలో చూపినట్లు) భూమి– చంద్రుడి రేఖతో సూర్యుడు భూమి రేఖ ఖచ్చితంగా 50కోణం చేసేట్లు చంద్రుడి కక్ష్య వాలుగా ఉండాలి. ఇక్కడ మీ చేయి సూర్యుడు ఉన్న వైపులో చంద్రుడు ఉండటాన్ని బట్టి లేదా సూర్యుడి నుండి ఖచ్చితంగా ఎదురుగా ఉన్న దానిని బట్టి ఎత్తులో లేదా తక్కువ స్థితిలో ఉంటుంది. కాంతి అడ్డుకోబడదు మరియు ఎటువంటి నీడలు ఉండవు. సూర్యుడికి అవతలి వైపు చంద్రుడు ఉన్నప్పుడు మనం పౌర్ణమి చూస్తాము.
   II. క్రింది పటము లో చూపినట్లు, సూర్యుడు, భూమి మరియు చంద్రుడు ఒకే రేఖపైన ఉండేట్లు చంద్రుడి కక్ష్య వాలుగా ఉండవచ్చు. ఇక్కడ మీ చేయి సూర్యుడు ఉన్న వైపున లేదా సూర్యుడికి అవతలి వైపున చంద్రుడు ఉన్నా మీ తల ఎత్తులో ఉండవచ్చు మరియు అది సూర్య కిరణాల దిశకి లంబంగా ఉన్నప్పుడు అది చాలా ఎత్తులో లేదా చాలా తక్కువ స్థితిలో ఉండవచ్చు. ఈ సందర్భంలో, చంద్రుడు పౌర్ణమి స్థితిలో ఉన్నప్పుడు భూమి కాంతిని అడ్డుకుంటుంది మరియు భూమి యొక్క నీడ చంద్రుడి పైన పడుతుంది.
   III. చంద్రుడి కక్ష్య యొక్క ఇతర స్థితుల వద్ద, సూర్యుడు మరియు చంద్రుడు భూమికి ఒక వైపున ఉన్నప్పటికీ లేదా భూమికి ఖచ్చితంగా ఇరువైపుల ఉన్నప్పుడు, సూర్యుడు– భూమి రేఖ మరియు భూమి– చంద్రుడి రేఖ మధ్య కోణం 00 మరియు 50 మధ్య మారవచ్చు.




**చిత్రం 3: చంద్రుడి యొక్క కక్ష్య భూమి యొక్క కక్ష్యతో $5^0$ కోణం చేస్తుంది.**

అలా, చాలా సమయాలలో చంద్రుడు సూర్యుడు మరియు భూమిని కలిపే రేఖకు కొద్దిగా పైన లేదా కొద్దిగా క్రింద వెళుతుంది మరియు అందువలన, అది సూర్య కాంతితో వెలుగుతుంది. కానీ కొన్ని సార్లు, సూర్యుడు, భూమి మరియు చంద్రుడు ఒక సరళ రేఖలో ఉండేట్లు కక్ష్యా ఆధారంగా ఉంటుంది (స్థితి బి).ఈ సమయంలో, భూమి సూర్య కాంతిని అడ్డుకుంటుంది మరియు చంద్రుడి పైన నీడ పడేట్లు చేస్తుంది.ఈ అరుదైన సమయాలలో, చంద్రుడు పూర్తిగా చీకటిగా ఉంటాడు. భూమికి అవతలి వైపున ఉన్న అర్ధ చంద్రుడు కూడా భూమికి అవతలి వైపున ఉంటుంది మరియు కావున సూర్యకాంతికి లోనవదు. భూమి మరియు సూర్యుడి వైపు సగం భూమి యొక్క నీడలో ఉన్నది. ఈ సమయంలో సంపూర్ణ చంద్రగ్రహణం ఉంటుంది. (లునా అనేది ఒక లాటిన్ పదం, దీని అర్థం చంద్రుడు)చంద్ర గ్రహణం చూసే అవకాశం మీకు ఉంటే దానిని చూడటం మరవకండి! చంద్రుడి పైన భూమి నీడ నిదానంగా కదిలే ఒక సుందర దృశ్యం. ఆసక్తికరంగా, అరిస్టాటిల్ అనే ఒక ప్రాచీన గ్రీకు శాస్త్రవేత్త, భూమి గోళాకారంగా ఉన్నది ఒక రుజువును ప్రతిపాదించాడు. భూమి ఏదైనా ఇతర ఆకారంలో ఉంటే, అది ప్రతి సారి ఒక గోళాకార నీడని ఏర్పరచలేదు. ఆ సమయంలో చాలా మంది భూమి ఒక డిస్క్ ఆకారంలో ఉందని నమ్మేవారు.

డిస్క్ ఎల్లప్పుడూ ఒక గుండ్రని నీడని ఏర్పరుస్తుందా? దానిని ప్రయత్నించండి!

కొన్నిసార్లు, సూర్యుడు-భూమి మరియు భూమి-చంద్రుడు రేఖ మధ్య కోణం సున్నా కాదు కానీ చంద్రుడి యొక్క కొంత భాగంలో మా




చిత్రం 4: పౌర్ణమి, సంపూర్ణ చంద్రగ్రహణం మరియు పాక్షిక చంద్ర గ్రహణం

కార్యకలాపం 1 చేస్తున్నప్పుడు, అమావాస్య సమయంలో సూర్యుడు మరియు భూమి మధ్య చంద్రుడు రావడం మీకు గుర్తు చేసుకోవచ్చు. పౌర్ణమి స్థితి లాగే, చంద్రుని యొక్క వాలుగా ఉన్న కక్ష్య వలన ఇది తరచుగా సంభవించదు. కానీ ఇది సంభవించితే, చంద్రుడు సూర్యుని అడ్డుకుంటుంది మరియు మనం సూర్య గ్రహణం చూస్తాము. మూడు రకాల సూర్య గ్రహణాలు ఉన్నాయి (చిత్రం 5లో చూపబడినాయి)

1. సంపూర్ణ సూర్య గ్రహణం: సూర్యుడిని పూర్తిగా చంద్రుడు అడ్డుకుంటుంది
2. పాక్షిక సూర్య గ్రహణం: సూర్యుడిలో కొంత భాగాన్ని మాత్రమే చంద్రుడు అడ్డుకుంటుంది
3. వలయాకార సూర్య గ్రహణం: సూర్యుని యొక్క బయటి వలయం కనిపించేట్లు ఉంచి, లోపలి వలయాన్ని మాత్రమే చంద్రుడు అడ్డుకున్నప్పుడు వలయం కనిపిస్తుంది

| | | |
|---|---|---|
|  |  |  |
| అ. 1999 లో ఫ్రాన్స్ నుండి తీసిన సంపూర్ణ సూర్య గ్రహణం. | బి. అక్టోబర్ 23, 2014 నాడు మినియాపోలిస్, యు ఎస్ ఎ నుండి తీసిన పాక్షిక సూర్య గ్రహణం | సి. మే 20, 2012 నాడు నేవాడ, యు ఎస్ ఎ నుండి తీసిన వలయాకార సూర్య గ్రహణం |
| క్రెడిట్: ఐ, లుక్ వియాటూర్ ద్వారా, సిసి బివై- ఎస్ఎ 3.0 https://commons.wikimedia.org/w/index.php?curid=1107408 | క్రెడిట్: టోమ్రుయెన్ ద్వారా - ఒవున్ వర్క్, సిసి బివై-ఎస్ఎ 4.0, https://commons.wikimedia.org/w/index.php?curid=36349192 | మూలం: https://commons.wikimedia.org/wiki/File:Annular_Eclipse._Taken_from_Middlegate,_Nevada_on_May_20,_2012.jpg (CC BY-SA 3.0) |

చిత్రం 5: భూమి నుండి చూసినప్పుడు సూర్య గ్రహణం

సూర్య గ్రహణం ఎలా ఏర్పడుతుందో వివరించే ఒక చిత్రాన్ని గీయండి.

**మెదడుకి పదును:**

1. ఏదైనా ఇవ్వబడిన రోజులో చంద్రుడి ఒక్క అన్ని దశలను భూమి పైన ఉన్న అందరు ప్రజలు చూడగలరా?
2. దక్షిణ అర్ధ గోళంలో ఉన్న ప్రజలు ఉత్తర అర్ధ గోళంలో ఉన్న ప్రజల లాగే చంద్రుడి యొక్క అదే దశను చూడగలరా?
3. మీరు చంద్రుడి పైన ఉన్నారని అనుకుందాము. చంద్రుడి నుండి భూమి ఎలా కనిపిస్తుంది? పాఠం 2లో మనం అప్పటికే చర్చించినట్లు, భూమి నుండి సూర్యుడు మరియు చంద్రుని యొక్క సైజు దాదాపు ఒకే లాగా

ఉంటుంది. చంద్రుడి నుండి సూర్యుడు మరియు భూమి యొక్క సైజు ఒకే లాగా కనిపిస్తుందా? లేదు అయితే, భూమి సూర్యుడి కన్నా చిన్నగా లేదా సూర్యుడి కన్నా పెద్దగా కనిపిస్తుందా? మీరు భూమి యొక్క దశలను చూడగలరా?భూమి నుండి మనం పౌర్ణమి చూసినప్పుడు చంద్రుడి నుండి భూమి ఎలా కనిపిస్తుంది?

a. భూమి నుండి మనం అమావాస్య చూసినప్పుడు చంద్రుడి నుండి భూమి ఎలా కనిపిస్తుంది?
b. భూమి నుండి మనం సగం చంద్రుడిని చూసినప్పుడు చంద్రుడి నుండి భూమి ఎలా కనిపిస్తుంది?
c. భూమి నుండి మనం చంద్ర గ్రహణం చూసినప్పుడు, చంద్రుడి నుండి మీరు ఏమి చూస్తారు?

# యూనిట్ 2: చంద్రుడు

## పాఠము 4: డిజిటల్ యాక్టివిటీ

గత పాఠంలో, భూమి నుండి చంద్రుడిలో వెలుతురు భాగం ఎంత ఉన్నదో దానిని బట్టి చంద్రుడి దశలు ఉంటాయని మనం నేర్చుకున్నాము. పౌర్ణమి నాడు, మొత్తం వెలుతురు భాగం భూమి వైపు ఉంటుంది మరియు అమావాస్య నాడు మొత్తం చీకటి భాగం భూమి వైపు ఉంటుంది. పౌర్ణమి రాత్రులు , ఎప్పుడో ఒకసారి, సూర్యుడు, భూమి మరియు చంద్రుడు ఖచ్చితంగా ఒక రేఖలో సూర్య కాంతి చంద్రుడి పై పడకుండా భూమి అడ్డుకున్నప్పుడు మరియు మనం చంద్ర గ్రహణం చూస్తామని కూడా మనం నేర్చుకున్నాము. అలాగే, అరుదైన సందర్భాలలో, అమావాస్య రోజులలో, సూర్యుడు చంద్రుడు మరియు భూమి ఒక రేఖలో ఉంటాయి. కావున మనం భూమి నుండి చూసినప్పుడు, సూర్యుడు చంద్రుడి ద్వారా కప్పబడతాడు మరియు మనం సూర్య గ్రహణం చూస్తాము.

### చంద్రుడు ఉదయించే మరియు అస్తమించే సమయం.

దశ వలయాన్ని పూర్తి చేయడానికి చంద్రుడు 29.5 రోజులు పడుతుంది. అంటే, చంద్రుడు తమ దశ వలయాన్ని పూర్తి చేస్తుండగా భూమి 29 సార్ల కన్నా ఎక్కువగా భూమి భ్రమణం చేస్తుందని అర్థం. భూమి నుండి చూసినప్పుడు, ఒక్కో భ్రమణంలో, చంద్రుడు తూర్పు నుండి ఉదయించి తన ఖగోళ మార్గం అనుసరించి మరియు పశ్చిమాన అస్తమిస్తుంది.24 గంటల సమయంలో చంద్రుడి ఆకారం స్వల్పంగా మారుతుంది; కావున ఒక రోజులో ప్రపంచం అంతటా దాదాపు ఒకే దశని మనం చూస్తాము.

పౌర్ణమి రాత్రిలో, సూర్యుడు మరియు చంద్రుడు ఖచ్చితంగా భూమికి ఇరు వైపులా ఉంటాయి. కావున ఏదైనా ఇవ్వబడిన ప్రదేశంలో, ఇండియాలో **అనగా మన**, చంద్రుడు సూర్యాస్తమయ సమయంలో ఉదయిస్తుంది, రాత్రంతా ఆకాశంలో ఉంటుంది మరియు సూర్యోదయ సమయంలో అస్తమిస్తుంది.(ఒక పౌర్ణమి రాత్రిలో, చంద్రుడు దాదాపు సాయంత్రం 6 గంటలకు ఉదయించి మరియు దాదాపు 12 గంటల తరువాత, అంటే, తరువాత రోజు ఉదయం 12 గంటలకు అస్తమిస్తుంది). ఇప్పుడు, తరువాత సూర్యాస్తమయ సమయానికి, చంద్రుడు త దశను మాత్రమే మార్చలేదు కానీ తన కక్ష్య నుండి కొంత ముందుకు కూడా కదిలింది. కావున అది కొంత ఆలస్యంగా ఉదయిస్తుంది. దీనిని నేర్చుకోవడానికి ఒక కార్యకలాపం చేద్దాము.

#### కార్యకలాపం 1: చంద్రోదయ సమయంలో మార్పులు (రోల్ ప్లే)

**ప్రక్రియ**

1. జంటలుగా, కనీసం కొన్ని అడుగుల దూరంలో నిలబడండి.
2. ఒక్కో జంటలో, ఎడమ వైపున ఉన్న విద్యార్థులు భూమిగా ఉంటారు మరియు కుడి వైపున ఉన్న విద్యార్థులు చంద్రుడిగా ఉంటారు.
3. సూర్య కిరణాలు వచ్చే దిశను స్థిరపరచండి.
4. పౌర్ణమి స్థితితో ప్రారంభించండి. అంటే, సూర్యుడు మరియు చంద్రుడు భూమికి ఇరువైపుల ఉండాలని అర్థం. చంద్రుడు భూమి వైపు ఉన్నదని అనుకుందాము.
5. చంద్రుడు ఎడమ చేతి వైపు మరియు సూర్యుడు కుడి చేతి వైపు ఉండేట్లు భూమి నిలబడాలి. ఈ సమయంలో

ముక్కు వద్ద ఉన్న వ్యక్తి (నీతు) చంద్రుడిని తూర్పు భాగంలో మరియు పశ్చిమ భాగాన సూర్యుడిని చూడగలదు.

6. ఇప్పుడు, భూమి చుట్టూ తిరగడం ప్రారంభించాలి. అదే సమయంలో, భూమి చుట్టూ చంద్రుడు కూడా చాలా నిదానంగా తిరగడం ప్రారంభించాలి. భూమి భ్రమణ దిశ మరియు చంద్రుడు తిరిగే దిశ ఒకటే ఉండేట్లు నిశ్చయపరచండి (భ్రమణం మరియు చుట్టూ తిరిగే దిశల కొరకు కుడి చేతి బొటన వేలి సూత్రాన్ని ఉపయోగించండి).
7. నీతుకి సూర్యుడు అస్తమిస్తాడు మరియు పౌర్ణమి ఉదయిస్తుంది **(చిత్రం 1)**.
8. భూమి ఒక భ్రమణం పూర్తి చేసే సమయానికి (సూర్యుడి నుండి ఖచ్చితంగా దూరంగా ఉంటుంది) చంద్రుడు ఒకటి లేదా రెండు అడుగులు ముందు కదిలి ఉంటుంది. కావున నీతు సూర్యాస్తమయ సమయంలో తూర్పు అర్ధ భాగంలో చంద్రుడు ఉదయించడం చూడలేదు. నీతు చంద్రుడిని చూడటానికి భూమి మరి కొంత భ్రమణం చేయాల్సి ఉంటుంది. అంటే సూర్యాస్తమయం మరియు అర్ధరాత్రి మధ్య క్షీణించే గిబ్బస్ చంద్రుడు ఉదయిస్తుందని మరియు సూర్యోదయం మరియు మధ్యాహ్నం మధ్య అస్తమిస్తుంది. పగటి పూట మీరు ఆకాశంలో గిబ్బస్ చంద్రుడిని గమనించారా? చూడకపోతే, దాని కొరకు చూడండి!
9. మీరు కొంత ముందుకు వేగంగా, చంద్రుడు సగం భాగంలో క్షీణిస్తున్నప్పుడు (సూర్యుడు-భూమి-చంద్రుడు కోణం $90^0$) వెళితే మీరు క్షీణించే అర్ధ చంద్రుడు అర్ధరాత్రి ఉదయించి మరియు మధ్యాహ్నం అస్తమించడం చూస్తారు(**చిత్రం1**).
10. అదే విధంగా, వృద్ధి చెందుతున్న నెలవంక అర్ధరాత్రి మరియు సూర్యోదయం మధ్య ఉదయిస్తుంది మరియు మధ్యాహ్నం మరియు సూర్యాస్తమయం మధ్య అస్తమిస్తుంది.
11. చివరిగా, అమావాస్య స్థితిలో, సూర్యుడు మరియు చంద్రుడు కలిసి ఉదయిస్తారు మరియు కలిసి అస్తమిస్తారు. అయితే, మనం చంద్రుడిని గమనించము ఎందుకంటే చంద్రుడి యొక్క చీకటి భాగం మాత్రమే భూమి నుండి కనబడుతుంది.
12. ఇప్పుడు వృద్ధి చెందుతున్న నెలవంక, వృద్ధి చెందే అర్ధ చంద్రుడు మరియు క్షీణించే గిబ్బస్ ఉదయించే మరియు అస్తమించే సమయాలు కనుగొనండి.

దయచేసి మీరు నేర్చుకున్న చిత్రం గీయండి.

ప్రతి రోజు చంద్రుడు ఎంత ఆలస్యంగా ఉదయిస్తాడో మనం కనుగొందాము.
ఇది పౌర్ణమి సమయంలో సూర్యాస్తమయం అయినప్పుడు ఉదయిస్తుంది, మరియు అమావాస్య సమయంలో సూర్యోదయం అయినప్పుడు ఉదయిస్తుంది. అంటే 15 రోజులు ఇది 12 గంటలు ఆలస్యంగా (అంటే 720 నిమిషాలు) ఉంటుంది. ఒక రోజు ఇది  నిమిషాలు ఆలస్యం అవుతుంది.

స్థానిక క్యాలెండర్ లేదా వార్తా పత్రికలలో మీరు చంద్రోదయ సమయాలను మీరు కనుగొనవచ్చు .రెండు వరుస రోజులలో చంద్రోదయ సమయం కనుగొనండి మరియు వాటితో మన ఊహ సరిపోతుందేమో సరిచూడండి. సరిపోకపోతే, మీకు ఎంత తేడా వచ్చింది?




**చిత్రం 1:** చంద్రోదయ సమయంలో మార్పులు

---

## సౌర మరియు నక్షత్ర నెల

**పాఠం 5** లో, మీరు చంద్రుడి యొక్క చలనం గురించి నేర్చుకున్నారు. ఇది భూమి చుట్టూ ఒక చుట్టు పూర్తి చేయడానికి 27.3 రోజులు పడుతుందని మీకు గుర్తుండవచ్చు. కానీ **పాఠం 6**లో చంద్రుడు దశ వలయం (15 రోజులు వృద్ధి చెందడం + 15 రోజులు క్షీణించడం) పూర్తి చేయడానికి దాదాపు 29.5 రోజులు పడుతుందని మీరు నేర్చుకున్నారు. భూమి చుట్టూ చంద్రుడు ఒక చుట్టు పూర్తి చేయడానికి దాదాపు 27 రోజులు తీసుకుంటే దీని దశ వలయం 29 రోజులు ఎందుకు తీసుకుంటుంది?

దీనిని మనం మరింత జాగ్రత్తగా చూద్దాము. మనం పౌర్ణమి రాత్రి నాడు చంద్రుడిని పరిశీలించడం ప్రారంభించాము అనుకుందాము. దీని స్థితిని అనుసరించడానికి, దానికి సమీపంలో ప్రకాశవంతంగా ఉన్న నక్షత్రాన్ని మనం గుర్తిస్తాము. దానికి నక్షత్రం **(ఎ)** అని పేరు పెడదాము. తరువాత రోజు, చంద్రుడు కొంత ఆలస్యంగా ఇంకొక ప్రకాశవంతమైన నక్షత్రం **(బి)** కి సమీపంగా ఉదయిస్తుంది. మూడవ రోజు, ఇది ఇంకా ఆలస్యంగా మరియు ఇంకొక ప్రకాశవంతమైన నక్షత్రం **(సి)** కి సమీపంగా ఉదయిస్తుంది. ఈ విధంగా, చంద్రుడు తమ కక్ష్యలో ప్రతి రోజు వెళుతూ, వేరొక నక్షత్రానికి సమీపంగా కనిపిస్తుంది. ఇది మళ్లీ నక్షత్రం **(ఎ)** కి_ వద్దకు వచ్చినప్పుడు, అది భూమి చుట్టూ ఒక సారి భ్రమణం పూర్తి చేసి ఉండాలి మరియు మనం మళ్ళీ పౌర్ణమిని చూడాలి. కానీ మనం చూడము! దీనికి బదులుగా మనం వృద్ధి చెందే గిబ్బస్ చూస్తాము. ఎందుకంటే భూమి తన కక్ష్యలో ముందుకు కదిలింది, చంద్రుడు భూమితో కలవాలంటే చంద్రుడికి కొన్ని రోజులు కావాలి. కొన్ని రోజుల తరువాత, చంద్రుడు మళ్లీ సూర్యుడికి ఖచ్చితంగా ఇంకొక వైపు ఉంటుంది మరియు మనం మళ్లీ పౌర్ణమి చూస్తాము. పౌర్ణమి సమయంలో, చంద్రుడు నక్షత్రం **(ఎ)** కి బదులుగా నక్షత్రం **(సి)** కి సమీపంగా, గత పౌర్ణమి సమయంలో చూసినట్లు కనిపిస్తుంది.

దీనిని నేర్చుకోవడానికి ఒక కార్యకలాపం చేద్దాము.

### కార్యకలాపం :నక్షత్రాల పరంగా చంద్రుని చలనం (రోల్ ప్లే)

#### ప్రక్రియ

1. ఈ కార్యకలాపానికి మనకు కనీసం 6 మంది విద్యార్థులు కావాలి. ఈ కార్యకలాపంలో 30 మంది విద్యార్థులను వరకు ఉంచవచ్చు.
2. ముగ్గురు విద్యార్థులు సూర్యుడు, భూమి మరియు చంద్రుడి పాత్రలలో ఉంటారు. మిగిలిన వారు నక్షత్రాలుగా ఉంటారు. అక్కడ 27 నక్షత్రాలు ఉంటే, వారు సూర్యుడు, భూమి మరియు చంద్రుడు చుట్టూ ఒక పెద్ద వృత్తంలో

నిలబడాలి. మూడు నక్షత్రాలు మాత్రమే ఉంటే, వారు సూర్యుడు-భూమి-చంద్రుడికి ఒక వైపున దగ్గరగా **చిత్రం 2** లో చూపినట్లు నిలబడాలి. మిగిలిన అదనపు నక్షత్రాలు చుట్టూ ఒక వృత్తంగా నిలబడవచ్చు.

3. నక్షత్రం ఎ వద్ద పౌర్ణమి స్థితి నేపథ్యంలో చంద్రుడి సమీపంగా తీసుకోండి.
4. ఇప్పుడు, చంద్రుడు భూమి చుట్టూ తిరగాలి మరియు అదే సమయంలో భూమి కూడా సూర్యుడి చుట్టూ చాలా నిదానంగా చుట్టూ తిరగాలి (రెండూ కదిలే దిశను గుర్తుంచుకోండి! అవి ఒకే దిశలో ఉండాలి!)భూమి మరియు చంద్రడు చుట్టు తిరిగే వేగాలు సూర్యుడి చుట్టూ భూమి ఒక చుట్టు పూర్తి చేసే లోపు భూమి చుట్టూ చంద్రుడు 12 సార్లు తిరిగేటట్లు నిశ్చయపరచండి (ఈ కార్యకలాపానికి మీరు భూమి యొక్క భ్రమణాన్ని వదిలేయవచ్చు ఎందుకంటే అది ఇక్కడ సంబంధితం కాదు; ఇంకా, భూమి అంత భ్రమణం చేయలేదు!)
5. చంద్రుడు ప్రారంభించిన ప్రదేశానికి (నక్షత్రం **(ఎ)** దగ్గర) తిరిగి వచ్చే సమయానికి, భూమి తన కక్ష్యలో తప్పక ముందుకు కదిలి ఉంటుంది. కావున చంద్రుడు కొద్దిగా ముందుకు, నక్షత్రం **(సి)** కి సమీపంగా కదలాలి, కావున ఇప్పుడు మళ్ళీ పౌర్ణమి అవుతుంది.

దయచేసి మీరు నేర్చుకున్నది గీయండి. మీ రెఫరెన్సు కోసం **చిత్రం 2**చూడండి.




**చిత్రం 2:** నక్షత్రాల నెల 27.3 రోజులు మరియు చంద్రుడి మాసం 29.5 రోజులు ఉంటాయి.

చంద్రుడు వెనుక నక్షత్రాల పరంగా ఒక చుట్టు 27.3 రోజులలో పూర్తి చేస్తుంది; కావున దానిని నక్షత్రాల నెల అంటారు '(సైడెరా' అనే లాటిన్ పదం నుండి , దీని అర్థం నక్షత్రం); చంద్రుడు ఒక దశ వలయాన్ని 29.5 రోజులలో పూర్తి చేస్తుంది, అందుకే దీనిని చంద్ర మాసం (సునోడికోస్ అనే గ్రీకు పదం నుండి గ్రహింపబడినది అని దీని అర్థం ఈ సందర్భంలో సూర్యుడు మరియు చంద్రులకు సంబంధించినది).పాత క్యాలెండర్లు చంద్ర మాసాన్ని ఉపయోగిస్తాయి, కానీ అదే సమయంలో, వ్యక్తులు నక్షత్రాల పరంగా చంద్రుని చలనాన్ని కూడా గమనిస్తూ ఉంటారు. కావున ప్రతి రోజు చంద్రుని దగ్గర ఒక నక్షత్ర కూటమి (ఒక నిర్దిష్ట ఏర్పాటులో ఉన్న నక్షత్రాలు) గుర్తించబడినది. చైత్రి పంచాంగంలో (చైత్రం మాసంతో మొదలయ్యే హిందూ క్యాలెండర్)లో మరియు దీని చాలా మార్పులలో, ఈ నిర్దిష్ట నక్షత్ర కూటములను 'నక్షత్రాలు' అంటారు. చంద్రుడు నక్షత్రాల పరంగా తన చుట్టూ తిరగడానికి 27 రోజుల కన్నా ఎక్కువ తీసుకుంటుంది కావున, 27 నక్షత్రాలు ఉన్నాయి. ఆ నెలలో పౌర్ణమి రాత్రి నాడు చంద్రుడు ఉన్న నక్షత్రం పేరుతో నెలలకు పేరు పెట్టారు. ఉదాహరణకు, చిత్త నక్షత్రం సమీపంలో పౌర్ణమి ఉన్న నెలను చైత్ర అని అంటరు. వైశాఖ మాసానికి, చంద్రుడు విశాఖ నక్షత్రంలో కనిపిస్తుంది. పట్టిక 1 అన్ని నక్షత్రాల పేర్లను జాబితా చేస్తుంది. మీరు కొన్ని నెలల పేర్లు వాటిలో కొన్నిటిని బట్టి మీరు గుర్తించగలరా?

పట్టిక 1: నక్షత్రాల జాబితా. కొన్ని నక్షత్రాలకు అనురూపంగా నెలల పేర్లను గుర్తించండి.

| నెం. | నక్షత్రం | ఇండియన్ క్యాలెండర్ నెల |
|---|---|---|
| 1 | అశ్విని | అశ్విని |
| 2 | భరణి | |
| 3 | కృతిక | |
| 4 | రోహిణి | |
| 5 | మృగశిర | |
| 6 | ఆరుద్ర | |
| 7 | పునర్వసు | |
| 8 | పుష్యమి | |
| 9 | ఆశ్లేష | |
| 10 | మఘ | |
| 11 | పుబ్బ | |
| 12 | ఉత్తర | |
| 13 | హస్త | |
| 14 | చిత్త | త్రచై |
| 15 | స్వాతి | |
| 16 | విశాఖ | |
| 17 | జ్యేష్ట | |
| 18 | అనూరాధ | |
| 19 | మూల | |
| 20 | పూర్వాషాడ | |
| 21 | ఉత్త రాషాడ | |
| 22 | శ్రవణం | |
| 23 | ధనిష్ట | |
| 24 | శతభిషం | |
| 25 | పూర్వా భాధ్రా | |
| 26 | ఉత్తరా భాద్రా | |
| 27 | రేవతి | |

27 నక్షత్రాలు ఉన్నాయి. ఒక సంవత్సరంలో చంద్రుడు భూమి చుట్టూ 12 సార్ల కన్నా కొద్దిగా ఎక్కువ భ్రమణం పూర్తి చేస్తుంది; కావున 12 నెలలు ఉన్నాయి. కొన్ని నెలల పేర్లు నక్షత్రాల పేరుతో ఉన్నాయి. కొన్ని నక్షత్రాలు, వాటి సమీపంలో పౌర్ణమి చూసినప్పుడు ఆ నెలకు వాటి పేరు పెట్టారు.

# యూనిట్ 3: సౌర కుటుంబం

## పాఠము 1: సౌర కుటుంబాన్ని కొలవడం

### పరిచయం

యూనిట్ 1 మరియు 2లో, మీరు భూమి మరియు దాని ఉపగ్రహం, చంద్రుడి గురించి నేర్చుకున్నారు. భూమి కాకుండా, సూర్యుని చుట్టూ ఇతర వస్తువులైన గ్రహాలు, కొన్ని గ్రహాల చుట్టూ తిరిగే ఉపగ్రహాలు , చిన్న గ్రహాలు మరియు నక్షత్ర శకలాలు మరియు అలా తిరిగేవి ఉన్నాయి. ఈ వస్తువులు అన్నీ సూర్యుడితో కలిపి 'సౌర కుటుంబం' అంటారు. సౌర కుటుంబం యొక్క ముఖ్య భాగాలు కొన్నిటి గురించి నేర్చుకుందాము.

**సూర్యుడు:** సూర్యుడు ఒక నక్షత్రం, అంటే శక్తిని ఉత్పత్తి చేస్తుందని అర్థం. విశ్వంలో చాలా చాలా నక్షత్రాలు ఉన్నాయి. వాటిలో ఒకే ఒకటి సూర్యుడు! అది చాలా పెద్దది కాదు లేదా చాలా చిన్నది కాదు. ఇది పాలపుంత కేంద్రం నుండి చాలా దూరంగా ఉన్నది (మనం పాఠము 12లో పాలపుంత గురించి మరింత కొంచెం నేర్చుకుంటాము).ఇది ఏ విధంగానూ ప్రత్యేకం కాదు! ఏదైనా ఇతర నక్షత్రం లాగే, సూర్యుడు ఒక భారీ ద్రవ్యరాశి కలిగినది మరియు అలా ఇది సౌర కుటుంబంలో అన్ని గ్రహాలు మరియు ఇతర చిన్న వస్తువుల పైన గురుత్వాకర్షణ శక్తిని కలిగి ఉంటుంది. అందుకే సౌర కుటుంబంలోని వస్తువులు దాని చుట్టూ తిరుగుతాయి.

ఇది ఒక చిన్న నక్షత్రం అయినప్పటికీ, సూర్యుడు ఎక్కువ మొత్తంలో శక్తిని ఉత్పత్తి చేస్తుంది. మనం సూర్యుడి వలన మాత్రమే కాంతి, ఉష్ణము మరియు ఇతర రూపాలలో శక్తిని పొందుతాము. సూర్యుడి నుండి ఇంత పెద్ద మొత్తంలో శక్తి ఎలా ఉత్పత్తి అవుతుంది? సూర్యుడు హైడ్రోజన్($_1H$,) తేలిక మూలకంతో చేయబడి ఉంటుంది. హైడ్రోజన్ పరమాణువుల యొక్క కేంద్రకాలు సంయోగం చెందినప్పుడు, హీలియం ($_2He$), రెండవ అతి తేలికైన మూలకం, ఉత్పత్తి చేయబడుతుంది. హీలియం కేంద్రకం యొక్క ద్రవ్యరాశి హైడ్రోజన్ పరమాణువు కన్నా కొద్దిగా తక్కువగా ఉంటుంది. ఇది ఎందుకంటే కొద్ది మొత్తంలో ద్రవ్యారాశి పెద్ద మొత్తంలో శక్తిగా మార్చబడుతుంది. ఈ ప్రక్రియనే 'కేంద్రక సంలీనం' అంటారు. ఈ ప్రక్రియ నిరంతరంగా సూర్యుడిలో కొనసాగుతుంది ఫలితంగా సూర్యుడిపైన నిరంతరంగా విస్ఫోటనాలు జరుగుతాయి. దీని ఫలితంగా, సూర్యుడు చాలా వేడిగా ఉంటుంది (కేంద్రకంలో ఉష్ణోగ్రత సుమారుగా $1.57\times10^7$ K, ఉపరితలంలో ఉష్ణోగ్రత 5,772 K ఉంటుంది) మరియు ఇది శక్తిని విభిన్న రూపాలలో విడుదల చేస్తుంది (రేడియో తరంగాలు, మైక్రో తరంగాలు, పరారుణ, అన్ని రంగులలో దృగ్గోచర కాంతి, అతినీలలోహిత, ఎక్స్ కిరణాలు)[8]

---

8 నిర్దిష్ట ద్రవ్యరాశి నుండి ఉత్పత్తి అయ్యే శక్తి పరిమాణం ఐన్‌స్టీన్ యొక్క ప్రముఖ సమీకరణం ద్వారా ఇవ్వబడినది E=mc2 (ఇందులో 'E' అనేది 'm' ప్రమాణంలో ద్రవ్యరాశి నుండి ఉత్పత్తి అయిన శక్తి మరియు 'c' కాంతి వేగం).ఈ సమీకరణం ఎలా ఉత్పన్నం చేయబడినది మరియు ఇది ఎలా పని చేస్తుంది అని మీరు తెలుసుకోవాలంటే, మీరు అడ్వాన్స్ ఫిజిక్స్ చదవాల్సి ఉంటుంది.

ప్రత్యేక పరికరాలను ఉపయోగించి చూసినప్పుడు[9], కొన్ని సార్లు సూర్యుడి ఉపరితలంలో అకస్మాత్తుగా ఒక ప్రకాశవంతమైన వెలుగు కనబడుతుంది. దీనినే సూర్యుడి మంట అంటారు. సూర్యుడి ఉపరితలంలో కూడా పైన మనం నల్లని మచ్చలు (సూర్యుడి మచ్చలు అంటాము) కూడా చూస్తాము. ఈ భాగాలు ఉపరితలంలో మిగిలిన వాటిలో పోల్చితే చల్లగా ఉంటుంది. సూర్యుడి వైపు సమీపంగా చూడటానికి చిత్రం 1 చూడండి.



**చిత్రం 1ఎ:** ఒక సూర్యుని మంటలో ఉన్న సూర్యుడి ఉపరితలం (9 జూన్ 2002 నాడు తీసినది)



**చిత్రం 1బి:** సూర్యుని మచ్చలు (సెప్టెంబర్ 2011లో తీసినది)

**క్రెడిట్**: **నాసా ద్వారా** – https://solarsystem.nasa.gov/galleries/a-handle-on-the-sun

క్రెడిట్: నాసా ద్వారా – http://www.dailymail.co.uk/sciencetech/article-2042428/Best-auroras-seen-Britain-thanks-huge-solar-flares.html, Public Domain, https://commons.wikimedia.org/w/index.php?curid=16800815

**చిత్రం 1:** సూర్యుడిని సమీపంగా చూసినప్పుడు

**గ్రహాలు:** అన్ని గ్రహాలు సూర్యుడి చుట్టూ తిరుగుతాయి. మన సౌర కుటుంబంలో ఎనిమిది గ్రహాలు ఉన్నాయని మీరు తప్పక తెలుసుకోవాలి. మీరు వాటి పేర్లు చెప్పగలరా? సరే, వాటిలో భూమి ఒకటి!మిగిలిన ఏడు గ్రహాలో, **ఐదింటిని** మన కంటితో చూడవచ్చు. అవి బుధుడు, అంగారకుడు, శుక్రుడు, గురు గ్రహం మరియు శని గ్రహం. వాస్తవానికి, చంద్రుడు మరియు శుక్రుడు తరువాత రాత్రి ఆకాశంలో అంగారకుడు అత్యంత ప్రకాశవంతమైన వస్తువు. గురు గ్రహం మరియు శని గ్రహాలు కూడా రాత్రి ఆకాశంలో ప్రకాశవంతమైన వస్తువులు ఎందుకంటే అవి నక్షత్రాలకు చాలా సమీపంగా ఉన్నాయి. మీ ఉపాధ్యాయుడు లేదా గ్రహాలను గుర్తించే ఎవరి సహాయంతోనైనా వాటిని పరిశీలించడానికి ప్రయత్నించండి. యురేనస్ మరియు నెప్ట్యూన్‌లను గమనించడానికి మీకు ఒక టెలిస్కోప్ కావాలి. ఈ గ్రహాలు అన్నీ విభిన్న సైజులలో, సూర్యుడి నుండి విభిన్న దూరాలలో ఉన్నాయి మరియు విభిన్న వేగాలతో అవి భ్రమణం చేస్తూ మరియు తమ చుట్టూ తిరుగుతాయి.(మరిన్ని వివరాల కొరకు పట్టిక 1 చూడండి)

9 ఎన్నడూ సూర్యుడిని మీ కళ్లతో లేదా టెలిస్కోప్‌లో చూడకండి. ఇది మీ కంటిని గాయపరుస్తుంది మరియు మీరు మీ కంటి చూపుని కూడా కోల్పోవచ్చు! సూర్యుడిని పరిశీలించడానికి మనకు ప్రత్యేకమైన పరికరాలు కావాలి. జ్ఞానంతో తెలిసిన వ్యక్తి ఉన్నప్పుడు మాత్రమే ఇది చేయండి.

పట్టిక 1: సూర్యుడు మరియు గ్రహాల యొక్క ప్రాథమిక సమాచారం

| గ్రహం పేరు | ద్రవ్యరాశి ($M_{\oplus}$) | వ్యాసార్థం ($R_{\oplus}$) | సూర్యుడి నుండి సగటు దూరం (ఎ యు) | భ్రమణాన్ని కాలం | చుట్టూ తిరగటం కాలం |
|---|---|---|---|---|---|
| సూర్యుడు | 332946 | 109 | 0 | 25 భూమి రోజులు | వర్తించదు |
| బుధ గ్రహం | 0.06 | 0.38 | 0.387 | 58.65 భూమి రోజులు | 79.78 భూమి రోజులు |
| అంగారకుడు | 0.82 | 0.95 | 0. 723 | 243.03 భూమి రోజులు | 1.88 భూమి సంవత్సరాలు |
| భూమి | 1 | 1 | 1 | 1 భూమి రోజు | 365.256 భూమి రోజులు |
| శుక్ర గ్రహం | 0.11 | 0.52 | 1.524 | 24 గంటల 37 నిమిషాలు | 224.7 భూమి రోజులు |
| గురు గ్రహం | 317.8 | 11.21 | 5.203 | 9 గంటల 50 నిమిషాలు | 11.86 భూమి సంవత్సరాలు |
| శని గ్రహం | 95.2 | 9.45 | 9.537 | 10 గంటల 14 నిమిషాలు | 29.46 భూమి సంవత్సరాలు |
| యురేనస్ | 14.6 | 4.01 | 19.19 | 17 గంటల 14 నిమిషాలు | 84.01 భూమి సంవత్సరాలు |
| నెప్ట్యూన్ | 17.2 | 3.88 | 30.07 | 16 గంటల 3 నిమిషాలు | 164.8 భూమి సంవత్సరాలు |

$M_{\oplus}$: ద్రవ్యరాశి (భూమి యొక్క గుణిజాలు); భూమి యొక్క ద్రవ్యరాశి 5.97×1024 కిగ్రా

$R_{\oplus}$: వ్యాసార్థం (భూమి యొక్క గుణిజాలు); భూమి యొక్క వ్యాసార్థం 6371 కిమీ

1 ఎ యు (ఆస్ట్రనామికల్ యూనిట్):భూమి కేంద్రం నుండి సూర్యుడి కేంద్రానికి మధ్య సగటు దూరం = 149.6×106 కిమీ

ఒక కార్యకలాపం ద్వారా సూర్యుడి చుట్టూ ఈ గ్రహాలు ఎలా కదులుతాయో చూద్దాము.

## కార్యకలాపం 1: గ్రహాలు చుట్టూ తిరగటం (రోల్ ప్లే)

### ప్రక్రియ

1. తొమ్మిది మంది గల ఒక సమూహాన్ని ఏర్పాటు చేయండి. ఒక  సూర్యుడు అవుతారు, ఇతరులు ఒక్కొక్కరు ఒక గ్రహం అవుతారు.
2. విద్యార్థిప్రతి విద్యార్థి తను వచ్చిన గ్రహం చుట్టూ తిరిగే అవధిని జాగ్రత్తగా చూసి మరియు గుర్తుంచుకోవాలి.
3. గ్రహాల లాగే అదే క్రమంలో ఒక రేఖలో ఉండాలి. సూర్యుడు, బుధుడు, శుక్రుడు గ్రహం...నెప్ట్యూన్. (గ్రహాలు ఎన్నడూ ఇలా ఒకే రేఖలో రావు, వాటి క్రమం మరియు సాపేక్ష వేగాలను అర్థం చేసుకోవడానికి మనం దీనిని చేస్తున్నాము).
4. ఇప్పుడు, ముందుగా భూమి ఒక చుట్టు తిరగాలి (భ్రమణాన్ని వదిలేయండి).భూమి సూర్యుడి ఒక చుట్టు పూర్తి చేసే లోపు బుధుడు దాదాపు నాలుగు చుట్లు పూర్తి చేసేట్లు భూమి వేగం ఉండాలి.
5. భూమి ఒక చుట్టు పూర్తి చేసిన తరువాత, మిగిలిన గ్రహాలు ప్రారంభించవచ్చు. బుధుడు వేగంగా వెళ్లాలి మరియు అంగారకుడు భూమి కన్నా కొద్దిగా నిదానంగా వెళ్లాలి. గురు గ్రహం నుండి, గ్రహాలు చాలా నిదానంగా ఉండాలి.

భూమి ఒక చుట్టు పూర్తి చేసిన సమయానికి, గురు గ్రహం తన కక్ష్యలో పన్నెండవ వంతు మాత్రమే కదలాలి మరియు నెప్ట్యూన్ కేవలం ఒక అడుగు మాత్రమే కదలాలి.

6. సూర్యుడికి సమీపంగా ఉన్న గ్రహాల చుట్టూ తిరిగే వేగం తక్కువగా ఉంటుంది. వాటి కక్ష్యలు చిన్నవి. మీరు సూర్యుడి నుండి దూరంగా వెళ్లినప్పుడు, చుట్టూ తిరిగే సమయం పెరుగుతుంది. పట్టిక 1లో, ఈ గ్రహాలు సూర్యుడి నుండి చాలా దూరంగా ఉన్నట్లు మీరు చూస్తారు. సూర్య కాంతి గురు గ్రహానికి చేరుకోవడానికి 43 నిమిషాలు మరియు నెప్ట్యూన్ చేరుకోవడానికి నాలుగు గంటల కన్నా ఎక్కువ సమయం పడుతుంది! ప్రభావితంగా, వాటి కక్ష్యలు పెద్దవి. కావున ఆ దూరాన్ని పూర్తి చేయడానికి వాటికి ఎక్కువ సమయం పడుతుంది.
7. సూర్యుడికి భూమి ఒక వైపున ఉండి మరియు ఒక గ్రహం ఇంకొక వైపున ఉంటే, ఆ గ్రహం కనిపించదని పరిశీలించండి. కావున, ఏదైనా రాత్రిలో, మనం ఆకాశంలో చిన్న గ్రహాలను మాత్రమే చూస్తాను.
8. అప్పుడప్పుడు భూమి మరియు సూర్యుడి మధ్య బుధుడు లేదా శుక్రుడు  రావడం మీరు చూస్తారు.  ఇది ఒక సూర్య గ్రహణ పరిస్థితికి చాలా సారూప్యంగా ఉంటుంది. అయితే, గ్రహాల వాస్తవ సైజు చంద్రుడి కన్నా చాలా తక్కువ కావున, అవి సూర్యుడి పూర్తి సైజుని కప్పలేవు కానీ భూమి నుండి చూసినప్పుడు, సూర్యుడి డిస్క్ పైన కదులుతున్నట్లు కనిపిస్తాయి (చిత్రం2.)ప్రయాణాలను జాగ్రత్తగా పరిశీలించడం ముఖ్యం ఎందుకంటే గ్రహాల సైజు మరియు సూర్యుడి మచ్చలను నిర్ధారించడంలో అవి మనకు సహాయపడతాయి. అంగారకుడు మరియు దాని తరువాత గ్రహాల నుండి భూమి ప్రయాణం కనిపించవచ్చు. అది ఆసక్తికరంగా ఉండదా?



**చిత్రం 2ఎ:** బుధుడి ప్రయాణం (8 నవంబర్ 2006 నాడు తీసినది)


**చిత్రం 2బి:** శుక్రుడి ప్రయాణం ( 8 జూన్ 2012 నాడు తీసినది)

| | |
|---|---|
| కరేడిట్: నాసా ద్వారా – http://www.nasa.gov/images/content/162385main_Merctransit2006_sm.jpg on http://www.nasa.gov/vision/universe/solarsystem/20oct_transitofmercury.html, Public Domain, https://commons.wikimedia.org/w/index.php?curid=1355554 | క్రెడిట్: నాసా ద్వారా – https://www.nasa.gov/mission_pages/sdo/multimedia/gallery/venus-transit-2012-first.html |

చిత్రం 2: బుధుడు మరియు శుక్రుడి ప్రయాణం

9. సూర్యుడికి దగ్గరగా ఉండే గ్రహాలు సూర్యుడి నుండి చాలా దూరంలో ఉండే గ్రహాల కంటే చాలా వేగంగా సూర్యుని చుట్టూ తిరుగుతుంటాయి. ఫలితంగా, భూమి నుండి చూసినప్పుడు, ఒక సంవత్సరం తరువాత కొన్ని గ్రహాలు పూర్తి భిన్న స్థితిలో కనిపిస్తాయి మరియు కొన్ని గ్రహాలు దాదాపు అదే ప్రదేశంలో ఉంటాయి. ఇంకొక వైపు, నక్షత్రాలు ఖచ్చితంగా ఒక సంవత్సరం తరువాత అదే స్థితిలో కనిపిస్తాయి. ఈ విధంగా మనం ఒక సంవత్సరం

పూర్తయిందని తెలుసుకుంటాము. పురాతన వ్యక్తులు కొన్ని ఖగోళ వస్తువు మిగిలిన నక్షత్రాలు చేసే క్రమాన్ని పాటించవని గమనించారు. పురాతన గ్రీకులు వాటికి 'ప్లానెటెస్ ఆస్టెరెస్, అనే పేరు పెట్టారు అంటే 'సంచార నక్షత్రాలు' అని అర్థం, వాటి నుంచే ప్రస్తుత పేరు 'ప్లానెట్స్' గ్రహింపబడినది. పూరాతన వ్యక్తులు ఈ గ్రహాలు చాలా శక్తివంతమని కూడా అనుకున్నారు (చాలా గ్రహాలు ఇతర నక్షత్రాల కన్నా ప్రకాశవంతంగా కనిపిస్తాయి మరియు విభిన్నంగా కదిలేవి). కావున గ్రహాలు భూమి పైన జీవనాన్ని ప్రభావితం చేయగలవని వారు అనుకున్నారు. ఇలా జ్యోతిషశాస్త్రం అభివృద్ధి చెందింది. కానీ ఇప్పుడు నక్షత్రాల కన్నా గ్రహాలు ఎందుకు విభిన్నంగా కదులుతున్నట్లు కనిపిస్తాయి మరియు అవి ఎందుకు ప్రకాశవంతంగా ఉంటాయో మనకు తెలుసు! ఇంతేకాకుండా, పైన జీవం లేని ఒక వస్తువు, మన కన్నా చాలా దూరంలో ఉన్నది, మన జీవితాల పైన ప్రభావాన్ని చూపగలదు?మరియు అది వ్యక్తి నుండి వ్యక్తి ఎలా వేరుగా ఉంటుంది? కావున మీ జీవితంలో గ్రహాల వలన ఏదైనా జరిగిందని ఎవరైనా మీకు చెబితే, మీరు నమ్మడానికి ముందు దాని గురించి ఆలోచించండి!

సూర్యుని ఉత్తర ధ్రువం పైన నుండి నుండి చూసినట్లు సౌర కుటుంబం యొక్క చిత్రాన్ని గీయండి. అన్ని గ్రహాలు మరియు వాటి కక్ష్యలు (భూమిలాగా, అన్ని కక్ష్యలు దాదాపు వృత్తాకారంగా ఉన్నాయి) చూపండి. గ్రహాలు భూమి నుండి చూసినప్పుడు ఉన్న స్థితిలో ఉంచడానికి ప్రయత్నిం చండి,

1. బుధుడి ప్రయాణం చూడవచ్చు.
2. శుక్రుడు సూర్యుడి వెనుక ఉన్నది (ఈ పరిస్థితిని సముచ్ఛయం అంటారు)
3. అంగారకుడు సూర్యుడితో సముచ్ఛయంలో ఉన్నది.
4. గురు గ్రహం అర్ధరాత్రి జెనిత్‌లో కనిపిస్తుంది.
5. శని గ్రహం అర్ధరాత్రి ఉదయిస్తున్నట్లు కనిపిస్తుంది.
6. యురేనస్ అర్ధరాత్రి అస్తమిస్తున్నట్లు కనిపిస్తుంది.
7. సూర్యాస్తమ సమయంలో నెప్ట్యూన్ జెనిత్ పైన ఉన్నట్లు కనిపిస్తుంది.

ఇంత వరకు మేము అంతరిక్షంలోకి పంపిన ఉపగ్రహాల ద్వారా గ్రహాల గురించి మేము సమాచారాన్ని సేకరించాము. కొంత ఆసక్తికరమైన సమాచారం ఇక్కడ ఉన్నది. మొదటి నాలుగు గ్రహాలు, అంతర గ్రహాలుగా తెలుపబడిన వాటికి (బుధుడు, శుక్రుడు, భూమి మరియు అంగారకుడు) ఘన ఉపరితలాలు (దాని చుట్టూ ఒక ద్రవ పొరతో లేదా లేకుండా) ఉన్నాయి. కావున వాటిని రాతి గ్రహాలు అంటారు. నాలుగు ఇతర గ్రహాలు (గురు గ్రహం, శని గ్రహం, యురేనస్ మరియు నెప్ట్యూన్) అంతర గ్రహాల కన్నా చాలా పెద్దవి, కావున వాటిని దిగ్గజ గ్రహాలు అంటారు. గురు గ్రహం మరియు శని గ్రహం వాయువులతో (చాలా వరకు హైడ్రోజన్ మరియు హీలియం) చేయబడి ఉన్నాయి మరియు యురేనస్ మరియు నెప్ట్యూన్ విభిన్న రకాల మంచు గడ్డతో చేయబడి ఉన్నాయి.

## అంతర గ్రహాలు

1. మన సౌర కుటుంబంలో బుధుడు అతి చిన్న, తేలికైన మరియు అత్యంత వేగవంతమైన గ్రహం. దీనిలో వాతావరణం లేదు. సూర్యుడికి అతి సమీపంగా ఉండటం వలన, ఆ ప్రాంతాలలో ఉష్ణోగ్రత పగలు చాలా ఎక్కువగా ($\sim 427^0$ సెం) ఉంటుంది. కానీ వాతావరణం లేకపోవడం వలన, అది రాత్రి పూట చాలా చల్లబడుతుంది ($-173^0$ సెం). కావున పగటి పూట ఉష్ణోగ్రతలు మరియు రాత్రి పూట ఉష్ణోగ్రతలు బుధుడి పైన అత్యధికంగా ఉంటాయి.
2. దీని తరువాత, శుక్రుడు మేఘాలతో కప్పబడి ఉంటుంది. ఈ మేఘాల నుండి సూర్య కాంతి పరావర్తనం చెందుతుంది, అందుకే ఇది చాలా ప్రకాశవంతంగా కనిపిస్తుంది! ఈ మేఘాల మధ్య ఉష్ణము చిక్కుకుంటుంది, ఇది సౌర కుటుంబంలో శుక్రుడిని అత్యంత వేడి గల గ్రహంగా చేస్తుంది (గరిష్ట ఉష్ణోగ్రత $462^\circ$ సెం).శుక్రుడు దాదాపు భూమి సైజులో ఉంటుంది. ఉత్తర ధృవం నుండి చూసినప్పుడు, శుక్రుడు తప్ప అన్ని గ్రహాలు అపసవ్య దిశలో భ్రమణం చేస్తున్నట్లు కనిపిస్తాయి. శుక్రుడి నుంచి సూర్యుడు మరియు నక్షత్రాల మార్గం ఎలా కనిపిస్తుందో ఊహించండి!
3. మనం జీవించే గ్రహము భూమి. దీనికి ఘన ఉపరితలంతో ఎక్కు భాగం నీటి పొరతో ఉన్నది మరియు దీని చుట్టూ దాదాపు 100 కిమీలో వాతావరణం ఉన్నది. కానీ, మనకు భూమి గురించి దాని కన్నా ఎక్కువ తెలుసు!

కానీ భూమిని అధ్యయనం చేయడానికి, 'ఎర్త్ సైన్స్' లేదా 'జియోసైన్స్' అనే ఒక ప్రత్యేక విభాగం ఉన్నది.

4. అంగారక గ్రహంలో ఐరన్ ఆక్సైడ్ (తుప్పు పట్టిన ఇనుము) ఉన్నది అందుకే ఇది ఎర్రగా కనిపిస్తుంది. దీనిలో దీని ధృవాల పైన మంచు గడ్డ పొర ఉన్నది.

**మన గ్రహాలు**

1. మన సౌర కుటుంబంలో గురు గ్రహం అతి పెద్దది మరియు అతి బరువైన గ్రహం. ఒక టెలిస్కోప్ నుండి చూసినప్పుడు, దానిలో మనం ఎర్ర మచ్చని చూస్తాము. ఇది గత 350 సంవత్సరాల నుండి కొనసాగుతున్న ఒక తుఫాను. ఈ తుఫాను యొక్క వ్యాసం భూమి ఒక్క వ్యాసానికి మూడు రెట్లు ఉన్నది. దీనిని 'గ్రేట్ రెడ్ స్పాట్' అంటారు.
2. శని గ్రహం దీని వలయాలకు ప్రసిద్ధి చెందినది. దుమ్ము మరియు మంచు గడ్డతో తొమ్మిది వలయాలు చేయబడినాయి. ఈ వలయాల గరిష్ట మందం ఒక కిమీ మాత్రమే! శని గ్రహం కూడా వాయువు దిగ్గజం. దీని సాంద్రత 0.7 గ్రా/సెంమీ3 సమీపంగా ఉంటుంది ఇది నీటి సాంద్రత కన్నా తక్కువ. గుర్తుంచుకోండి, సాధారణ గది ఉష్ణోగ్రత వద్ద, స్వచ్ఛమైన నీటి సాంద్రత 1 గ్రా/సెంమీ3.ఇది అన్ని గ్రహాలలో కనీస సాంద్రతగా చేస్తుంది.
3. సూర్యుడి నుండి చాలా దూరంగా ఉండటం వలన, యురేనస్ చాలా చల్లగా ఉంటుంది. ఇది హైడ్రోజన్, హీలియం మరియు కొద్ది మొత్తంలో మిథేన్ మరియు అమ్మోనియాతో చేయబడి ఉంటుంది. భూమి పైన, ఈ మూలకాలు లేదా సంయోగ పదార్థాలు వాయురూపంలో ఉండవచ్చు, కానీ యురేనస్ లో గడ్డకట్టి ఉంటాయి. దాని కక్ష్యా తలం పైన ఉండేట్లు యురేనస్ అక్షం వంచబడి ఉంటుంది. యురేనస్‌లో పగలు మరియు రాత్రి సంభవిస్తాయా? యురేనస్‌లో ఋతువులు సంభవిస్తాయా? అవును అయితే, అవి ఎలా ఉంటాయి?
4. నెప్ట్యూన్ లో గాలులతో కూడిన వాతావరణం ఉన్నది. నెప్ట్యూన్ పైన గాలి యొక్క గరిష్ట వేగం (2,100 కిలోమీటర్లు గంటకు) సౌర కుటుంబంలో అత్యధికంగా ఉంటుంది. గురు గ్రహం పైన గ్రేట్ రెడ్ స్పాట్ లాంటి తుఫాను 'గ్రేట్ డార్క్ స్పాట్' ఉన్నది.

| | |
|---|---|
|  **చిత్రం 3ఎ:** బుధ గ్రహం |  **చిత్రం 3బి:** శుక్ర గ్రహం |
| క్రెడిట్: నాసా ద్వారా https://solarsystem.nasa.gov/planets/mercury/galleries | క్రెడిట్: నాసా ద్వారా – http://photojournal.jpl.nasa.gov/catalog/PIA00104, Public Domain, https://commons.wikimedia.org/w/index.php?curid=11826 |

| | |
|---|---|
| <br>**చిత్రం 3సి:** భూమి;రాత్రి పూట వెలుతురు ఉండే ఏకైక గ్రహం! | <br>**చిత్రం 3డి:** అంగారకుడు |
| క్రెడిట్: నాసా ఎర్త్ అబ్జర్వేటరీ చిత్రం, మిగ్యుయెల్ రోమన్స నాసా యొక్క గాడర్డ్ స్పేస్ ఫ్లైట్ సెంటర్ నుండి సౌమి ఎన్ పి పి వి ఐ ఐ ఆర్ ఎస్ డేటా జోషువా స్టీవెన్స్ ద్వారా | క్రెడిట్: ఇఎస్ఎ ద్వారా – యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ అండ్ మాక్స్– ప్లాంక్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ సోలార్ సిస్టం రీసర్చ్ ఫర్ ఒ ఎస్ ఐ ఆర్ ఐ ఎస్ టీం ఇ ఎస్ ఎ/ ఎమ్ పి ఎస్/యు పిడి/ ఎల్ ఎ ఎమ్/ ఐ ఎ ఎ/ఆర్ ఎస్ ఎస్ డి/ఐ ఎన్ టి ఎ/యు పి ఎమ్/ డిఎ ఎస్ పి/ఐ డి ఎ – http://www.esa.int/spaceinimages/Images/2007/02/True-colour_image_of_Mars_seen_by_OSIRIS, CC BY-SA 3.0-igo, https://commons.wikimedia.org/w/index.php?curid=56489423 |
| <br>**చిత్రం 3ఇ:** గురు గ్రహం | <br>**చిత్రం 3ఎఎఫ్:** శని గ్రహం |
| క్రెడిట్: నాసా ద్వారా, ఇ ఎస్ ఎ మరియు ఎ. సైమన్ (గోడ్డార్ స్పేస్ ఫ్లైట్ సెంటర్) – http://www.spacetelescope.org/images/heic1410a/ or http://hubblesite.org/newscenter/archive/releases/2014/24/image/b/, Public Domain, https://commons.wikimedia.org/w/index.php?curid=32799232 | క్రెడిట్: నాసా / జెపిఎల్ / స్పేస్ సైన్స్ ఇన్స్టిట్యూట్ ద్వారా – http://www.ciclops.org/view/5155/Saturn-Four-Years-On http://www.nasa.gov/images/content/365640main_PIA11141_full.jpg http://photojournal.jpl.nasa.gov/catalog/PIA11141, Public Domain, https://commons.wikimedia.org/w/index.php?curid=7228953 |

<table>
<tr><td><br>**చిత్రం 3జి:** యురేనస్</td><td><br>**చిత్రం 3హెచ్:** నెప్ట్యూన్</td></tr>
<tr><td>క్రెడిట్: నాసా/జెపిఎల్-కాల్టెక్ ద్వారా- http://web.archive.org/web/20090119235457/http://planetquest.jpl.nasa.gov/milestones_show/slide1.html (image link)http://photojournal.jpl.nasa.gov/catalog/PIA18182 (image link), Public Domain, https://commons.wikimedia.org/w/index.php?curid=5649239</td><td>క్రెడిట్: నాసా ద్వారా - జె పి ఎల్, పబ్లిక్ డొమెయిన్, https://commons.wikimedia.org/w/index.php?curid=640803</td></tr>
</table>

**చిత్రం 3:** మన సౌర కుటుంబం లోని గ్రహాల ఫోటోలు

# యూనిట్ 3: సౌర కుటుంబం మరియు ఆ పైన

## పాఠము 2: సౌర కుటుంబాన్ని కొలవడం

గత పాఠంలో, సూర్యుడి చుట్టూ గ్రహాలు తిరుగుతాయని మనం చూసాము. అంతర గ్రహాలు చిన్నవి మరియు ఘన పదార్థాలని కాగా ఇతర గ్రహాలు పెద్దవి మరియు వాయు స్థితి లేదా మంచు గడ్డతో చేయబడినాయి అని కూడా మనం నేర్చుకున్నాము. కానీ భూమి సైజుతో పోల్చినప్పుడు అవి ఎంత పెద్దవి? సూర్యుడి నుండి గ్రహాల సైజులు మరియు వాటి దూరాలను పోల్చుదాము.

**కార్యకలాపం 1: సౌర కుటుంబంలో గ్రహాల సాపేక్ష సైజులు మరియు దూరాలు (నమూనా)**

***మెటీరియల్:*** *ఒక కొలత టేపు, ఒక చాక్ పీసు మరియు పట్టిక 1 లో ఇవ్వబడిన వస్తువులు*

**ప్రక్రియ**

1. సైజుల మ్యాపింగ్: గ్రహాల యొక్క సాపేక్ష సైజులను చూపుతూ వస్తువుల యొక్క జాబితాని పట్టిక 1 తెలుపుతుంది. భూమి సైజు గోలీ సైజుతో 1 సెం. మీ. వ్యాసం అయితే, అతి పెద్ద గ్రహం అంగారకుడి సైజు ఒక కొబ్బరి కాయ సైజు వ్యాసంలో 11 సెం.మీ. ఉంటుంది. ఈ మెటీరియల్ అంతా సేకరించండి మరియు ఒక సరియైన క్రమంలో ఏర్పాటు చేయండి.

పట్టిక 1: సూర్యుడి నుండి గ్రహాల యొక్క సాపేక్ష సైజులు మరియు సాపేక్ష దూరాలను తెలుపుతూ వస్తువులు

| గ్రహం | వస్తువు | సూర్యుడి నుండి సాపేక్ష దూరం |
|---|---|---|
| బుధ గ్రహం | ఒక చిన్న పూస (వ్యాసం ~ 0.4 సెం.మీ.) | 45.4 మీటర్లు |
| శుక్ర గ్రహం | ఒక గోలీ (వ్యాసం ~ 1 సెం.మీ.) | 85 మీటర్లు |
| భూమి | ఒక గోలీ (వ్యాసం ~ 1 సెం.మీ.) | 117 మీటర్లు |
| అంగారకుడు | ఒక చిన్న పూస (వ్యాసం ~ 0.5 సెం.మీ.) | 178 మీటర్లు |
| గురు గ్రహం | ఒక కొబ్బరికాయ (వ్యాసం 11 సెం.మీ.) | 601 మీటర్లు |
| శని గ్రహం | ఒక పెద్ద నారింజ (వ్యాసం ~ 9 నుండి 10 సెం.మీ.) | 1119 మీటర్లు |
| యురేనస్ | టేబుల్ టెన్నిసు బంతి (వ్యాసం ~ 4సెం.మీ.) | 2250 మీటర్లు |
| నెప్ట్యూన్ | టేబుల్ టెన్నిసు బంతి (వ్యాసం ~ 4సెం.మీ.) | 3523 మీటర్లు |

2. దూరాలను మ్యాపింగ్ చేయడం: మీరు పైన ఉన్న అన్ని వస్తువులను ఒక వరుసలో ఉంచారా? ఖచ్చితంగా, ఒక పెద్ద

బల్ల పైన మీరు తప్పక ఉంచినట్లు అవి అంత సమీపంగా లేవు. అవి ఎంత విస్తరించి ఉన్నాయి? కనుగొందాము. స్కూలు ప్లే గ్రౌండు, ఒక పెద్ద కారిడార్ లేదా అంతగా రద్దీ లేని ఒక రోడ్డు పైకి వెళ్లండి. ఒక దిశలో మనకు కనీసం 120 మీటర్ల ప్రదేశం కావాలి.

3. భూమి వ్యాసం 1 సెం.మీ. అని ఊహించుకుంటే, అప్పుడు సూర్యుడు వ్యాసం 109 సెం.మీ. ఉండాలి. గ్రౌండు పైన 109 సెం.మీ. వ్యాసంతో ఒక వృత్తాన్ని గీయండి. ఇక్కడ ఈ వ్యాసంతో ఒక గోళం ఉన్నదని అనుకుందాము. ఇది మీ సూర్యుడు.(అంత పెద్ద ప్రదేశం పొందడం కష్టంగా ఉంటుంది, కావున మనం ఒక వృత్తం గీస్తాము మరియు ఒక గోళంగా ఊహిస్తాము.)
4. ఇప్పుడు సూర్యుడి కేంద్రం నుండి 453.9 సెంమీ కొలవండి. ఇక్కడ 0.4 సెంమీ వ్యాసం గల పూసని ఇక్కడ ఉంచండి. కుంచించుకుపోయిన సౌర కుటుంబంలో, ఇక్కడ అతి చిన్న (!) బుధుడు ఉండవచ్చు!
5. ఇప్పుడు, ఇంకొక 40 మీటర్లు (కేంద్రం నుండి 85 మీటర్లు) కొలవండి. అక్కడ శుక్రుడు గోలీ ఉంచండి.
6. 32 మీటర్లు (సూర్యుడి కేంద్రం నుండి 117 సెం.మీ. కొలవండి).ఇక్కడ భూమి గోలీ ఉంచండి.
7. మీకు ఇంకా ఖాళీ ఉంటే, అంగారకుడు, అంటే 0.5 సెం.మీ. పూసని సూర్యుడి యొక్క కేంద్రం నుండి 178 మీటర్ల వద్ద ఉంచండి (భూమి నుండి 61 మీటర్లు).
8. తరువాతి గ్రహం, అంగారకుడు, మన నమూనాలో కొబ్బరికాయ, సూర్యుడి నుండి 601 మీటర్లలో , అంటే అర కిలోమీటరు కన్నా ఎక్కువగా ఉంటుంది. ఈ దూరంలో మీరు 10 నిమిషాలు బాగా నడవాలి, కావున, మిగిలిన గ్రహాలు కుంచించుకుపోయిన చోట ఊహించండి.
9. మన నమూనాలో నారింజ అయిన శని గ్రహం, భూమి నుండి 1 కి.మీ. కన్నా ఎక్కువ దూరంలో ఉన్నది 15-నిమిషాలు నడిచే దూరంలో ఉన్నది. యురేనస్, టేబుల్ టెన్నిసు బాల్, రెండుంపావు కి.మీ. దూరంలో, 25-నిమిషాల నడక కన్నా ఎక్కువగా ఉన్నది.ఆశ్చర్యమేమీ కాదు, ఇది భూమి నుండి అంతగా కనిపించదు.
10. చివరిగా, నెప్ట్యూన్ భూమి నుండి బాగా మూడున్నర కిమీ దూరంలో ఉన్నది (దాదాపు 40 నిమిషాల నడక దూరంలో)! దీని కక్ష్య ఎంత పెద్దగా ఉంటుందో ఊహించండి. సూర్యుడు చుట్టూ ఒక చుట్టు పూర్తి చేయడానికి నెప్ట్యూన్ దాదాపు 165 సంవత్సరాలు ఎందుకు తీసుకుంటుందో ఇప్పుడు తెలుసుకుందాము!

---

సూర్యుడు మరియు గ్రహాలు కాకుండా, మన సౌర కుటుంబంలో ఇతర చిన్న వస్తువులు ఉన్నాయి. ఈ వస్తువుల గురించి మనం మరింత నేర్చుకుందాము.

**ఉపగ్రహాలు:** ఒక గ్రహం చుట్టూ వాటి మధ్య గురుత్వాకర్షణ బలం వలన ఒక వస్తువు కదిలినప్పుడు, దీనిని 'ఉపగ్రహం' లేదా ఆ గ్రహానికి 'చంద్రుడు' అంటారు. బుధుడు మరియు శుక్రుడు కాకుండా, అన్ని ఇతర గ్రహాలకు ఉపగ్రహాలు ఉన్నాయి. భూమికి ఒకే ఒక చంద్రుడు ఉన్నది మరియు అంగారకుడికి రెండు ఉపగ్రహాలు ఉన్నాయి. ఇప్పటి వరకు, మనం గురు గ్రహానికి మేము 67 ఉపగ్రహాలు కనుగొన్నాము. వాటిలో నాలుగు పెద్దవి: గానిమెడె బుధుడి కన్నా పెద్దది ఐయో మరియు కాలిస్టో మన చంద్రుడి కన్నా పెద్దవి మరియు యూరోపా మన చంద్రుడి కన్నా కొద్దిగా చిన్నది. గెలీలియో గెలీలి వాటిని ముందుగా చూసారు, ఆయన వాటిని గురు గ్రహాన్ని ఒక టెలిస్కోప్ ద్వారా 1610లో చూసారు (కావున వాటిని గెలీలియన్ చంద్రులు అంటారు).ఆయన వాటిని గురు గ్రహం యొక్క ఉపగ్రహాలుగా గుర్తించాడు. ఈ సమయంలోనే మనం ఇతర గ్రహాలకు కూడా ఉపగ్రహాలు ఉంటాయని మొదటిసారి తెలుసుకున్నాము.

శని గ్రహానికి 62 ఉపగ్రహాలు ఉన్నాయని తెలిసింది (వాటిలో ఒకటి మాత్రమే చంద్రుడి అంత పెద్దగా ఉన్నది).యురేనస్‌కి కనీసం 27 ఉపగ్రహాలు మరియు నెప్ట్యూన్‌కి 14 ఉపగ్రహాలు ఉన్నాయి. ఈ గ్రహాల నుండి ఒకే సారి బహుళ చంద్రుల యొక్క దృశ్యాన్ని ఊహించుకోండి! సౌర కుటుంబంలో ఎన్నుకోబడిన చంద్రుల కొరకు చిత్రం 1 చూడండి.




**చిత్రం 1:** భూమితో పోల్చినప్పుడు సౌర కుటుంబంలోని ఎన్నుకోబడిన ఉపగ్రహాల సైజులు

**క్రెడిట్:** ఒరిజినల్ గా నాసా ద్వారా అప్ లోడ్ చేయడమైనది; డియర్, కె ఎఫ్ పి, టోటోబాగిన్స్ ద్వారా సవరించబడినది – solarsystem.nasa.gov, Public Domain, https://commons.wikimedia.org/w/index.php?curid=1641353

**కృత్రిమ గృహాలు:** మానవులు వస్తువులను ఏదైనా గ్రహం యొక్క కక్ష్యలోకి ప్రయోగించినప్పుడు, వాటిని కృత్రిమ ఉపగ్రహాలు అంటారు. భూమి చుట్టూ చాలా కృత్రిమ ఉపగ్రహాలు తిరుగుతూ ఉన్నాయి. కృత్రిమ ఉపగ్రహాలు వాతావరణ సూచన, టెలి మరియు రేడియో కమ్యూనికేషన్ మరియు జి పి ఎస్ (గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్స్), మన స్థితిని నిరారించే మొబైల్స్‌లో ఉపయోగించేవి, ఉపయోగకరంగా ఉంటాయి. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఐ ఎస్ ఆర్ ఒ) 1975 నుండి ఉపగ్రహాలను విజయవంతంగా ప్రయోగిస్తున్నది. కృత్రిమ ఉపగ్రహాన్ని తమ కక్ష్యలో ఉంచి మరియు ప్రయోగించడానికి ఒక రాకెట్ అవసరమవుతుంది. ఆంధ్ర ప్రదేశ్ లోని శ్రీహరికోట లోని, సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి భారత రాకెట్లు ఉపయోగించి చాలా కృత్రిమ ఉపగ్రహాలు ప్రయోగించబడినాయి. వాటిలో, ఖగోళశాస్త్రంలో పరిశోధనను నిర్వహించడానికి ఆస్ట్రోసాట్ అనే పేరుగల ఉపగ్రహాన్ని సెప్టెంబర్ 28, 2015 నాడు ప్రయోగించడమైనది (చిత్రం 2 ఎ).కృత్రిమ ఉపగ్రహాలు ఇతర గ్రహాల చుట్టూ తిరగడానికి కూడా ప్రయోగించబడినాయి. మంగళయాన్ (మార్స్ ఆర్బిట్ మిషన్) అట్టి ఉపగ్రహాలలో ఒకటి ఐ ఎస్ ఆర్ ఒ ద్వారా 5 నవంబర్, 2013 నాడు ప్రయోగించబడినది.

|  |  |
|---|---|
| చిత్రం 2: ఆస్ట్రోసాట్ – ఇండియా యొక్క మొదటి బహుళ తరంగదైర్ఘ్య అంతరిక్ష ప్రయోగశాలకి అంకితమివ్వబడినది. | చిత్రం 2బి: మంగళయాన్ (మార్స్ ఆర్బిట్ మిషన్) గురించి పనిచేస్తున్న భారత శాస్త్రవేత్త |
| క్రెడిట్: ఐ ఎస్ ఆర్ ఒ http://www.isro.gov.in/astrosat/astrosat-gallery | క్రెడిట్: ఐఎస్ఆర్ఒ http://www.isro.gov.in/pslv-c25-mars-orbiter-mission/pslv-c25-mars-orbiter-mission-gallery |

**చిత్రం 2:** భారత కృత్రిమ గ్రహాలు

**చిన్న గ్రహాలు:** చిన్న గ్రహాలు గ్రహాల లాగే సూర్యుడి చుట్టూ తిరుగుతాయి కానీ వాటి ద్రవ్యరాశులు గ్రహాల కన్నా చాలా తక్కువ. అవి చాలా చిన్నవి మరియు వాటి ఆకారాలు గోళాకారంగా ఉండనక్కరలేదు. మొదటి చిన్న గ్రహం, సెరెస్ 1801లో కనుగొనబడినది. ప్లూటో గతంలో గ్రహంగా పరిగణించబడినది, ఇటీవల (2006లో) ఒక చిన్న గ్రహంగా వర్గీకరించబడినదని మీకు తెలిసి ఉండవచ్చు.7 లక్షలకు పైగా చిన్న గ్రహాలు ఉన్నాయి, సాధారణంగా వాటిని అంకెలు మరియు అక్షరమాల సంయోగంతో గుర్తించబడతాయి కానీ 21,009 పేర్లు ఉన్నాయి. వాటిలో చాలా వాటికి ఆసక్తికరమైన పని చేసే వ్యక్తుల పేరుతో పిలవబడుతాయి. ఇప్పటి వరకు తొమ్మిది మంది భారతీయుల పేర్లను చిన్నగ్రహాలకు పెట్టారు! వాటిలో చెస్ గ్రాండ్ మాస్టర్ విశ్వనాథన్ ఆనంద్; ఫిజిసిస్ట్ హంసా పద్మనాభన్; జువాలజిస్ట్ సైనుద్దీన్ పట్టాజీ; కంప్యూటర్ సైంటిస్ట్ అక్షత్ సింఘాల్; ఆవిష్కర్తలు, విష్ణు జయప్రకాష్, అనీష్ ముఖర్జీ, దేబరగ్య సర్కార్, హేతల్ వైష్ణవ్ మరియు మాధవ్ పాఠక్ ఉన్నారు. వారి ఆవిష్కరణలు మరియు ఆవిష్కారాలు చాలా ఆసక్తికరమైనవి. వారి ఆవిష్కరణల గురించి తెలుసుకోవడానికి ప్రయత్నించండి! వారిలో చాలా మంది చాలా చిన్న వారు స్కూలు లేదా కాలేజీలో చదవడం ముగించిన వారు వారి పేరుతో గ్రహాలని పిలవడం! మీరు కష్టపడి పని చేస్తే, మీరు కూడా ఖగోళ వస్తువుకి మీ పేరు పెట్టే అవకాశాన్ని పొందవచ్చు!

చిన్న గ్రహాలు పెద్దగా ఉన్నవి, దాదాపు గోళాకారంలో ఉన్న వాటిని మరుగుజ్జు గ్రహాలు అంటారు. సెరెస్ మరియు ప్లూటో రెండూ మరుగుజ్జు గ్రహాలు (చిత్రం 3 చూడండి). ప్లూటోకి ఛారన్ అనే చంద్రుడు కూడా ఉన్నది.

|  |  |
|---|---|
| **చిత్రం 3ఎ: సెరెస్** | **చిత్రం 3బి: ప్లూటో మరియు దాని చంద్రుడు ఛరాన్** |
| క్రెడిట్: జస్టిన్ కోవార్ట్ ద్వారా – సెరెస్ – ఆర్ సి 3 – హౌలని క్రేటర్, సి సి బి వై 2.0, https://commons.wikimedia.org/w/index.php?curid=49700320 | క్రెడిట్: నాసా ద్వారా / జాన్స్ హాప్కిన్స్ యూనివర్సిటీ అప్లైడ్ ఫిజిక్స్ లేబరేటరీ / సౌత్ వెస్ట్ రీసర్చ్ ఇన్ స్టిట్యూట్ – https://www.nasa.gov/mission_pages/newhorizons/images/index.html?id=371389 (see also http://photojournal.jpl.nasa.gov/catalog/PIA19966), Public Domain, https://commons.wikimedia.org/w/index.php?curid=44378681 |

**చిత్రం 3:** మరుగుజ్జ గ్రహాలు

ఆస్టిరాయిడ్లు: ఆస్టిరాయిడ్లు ఇంకొక రకమైన చిన్న గ్రహాలు చిన్న ఖగోళ వస్తువులు (పెద్ద రాళ్ల లాగా ఉండేవి) సూర్యుడి చుట్టూ తిరిగే వాటిని ఆస్టిరాయిడ్లు అంటారు. చాలా పెద్ద సంఖ్యలో ఆస్టిరాయిడ్లు (7.5 లక్షల కన్నా ఎక్కువ) బుధుడు మరియు అంగారకుడి చుట్టూ ఒక డిస్క్ రూపంలో ఏర్పడి తిరుగుతాయి. దీనిని ఆస్టిరాయిడ్ బెల్ట్ అని అంటారు (చిత్రం 4).అవి సాధారణంగా క్రమ రహిత ఆకారంలో ఉంటాయి మరియు వాటిలో నాలుగు మాత్రమే 400 కిమీ దూరంలో (జైపూర్ నుండి ఉదయపూర్ మధ్య ఉన్న దూరం) మరియు అతి పెద్దది కిమీ దూరంలో ఉన్నది. కావున వాటిని మన కంటితో మనం చూడలేము. బెల్ట్ చాలా వెడల్పుగా ఉంటుంది మరియు ఆస్టిరాయిడ్లు చాలా చిన్నవి అవి చాలా ఉన్నప్పటికీ, బెల్ట్ చాలా పలుచగా ఉంటుంది.

|  |  |
|---|---|
| చిత్రం 4ఎ: ఆస్టెరాయిడ్ 253 మాథిల్డె – దదపు 50 కిమీ దూరంలో ఉంటుంది (1997లో తీసినది ut1}నియర్ షూ మేకర్ ప్రోబ్ ద్వారా) | చిత్రం 4బి: ఆస్టెరాయిడ్ బెల్ట్ అంగారకుడు మరియు గురు గ్రహాల కక్ష్యల మధ్య ఉంటుంది. ఆస్టెరాయిడ్ బెల్ట్ లో ఉన్న ఏకైక చిన్న గ్రహం సెరెస్ మరియు బెల్ట్ లో అతి పెద్ద ఆస్టెరాయిడ్ వెస్టా. |
| క్రెడిట్: నాసా ద్వారా – http://nssdc.gsfc.nasa.gov/imgcat/html/object_page/nea_19970627_mos.html, Public Domain, https://commons.wikimedia.org/w/index.php?curid=1322412 | క్రెడిట్: నాసా/మెక్రెల్ ద్వారా https://www.jpl.nasa.gov/spaceimages/details.php?id=PIA19380 |

**చిత్రం** 4:ఆస్టిరాయిడ్లు

తోక చుక్కలు: సౌర కుటుంబంలో ఆసక్తికరమైన ఇంకొక వస్తువు తోక చుక్క. తోక చుక్కలు ధూళి మరియు మంచుతో చేయబడతాయి. అవి కూడా క్రమ రహిత ఆకారంలో ఉంటాయి మరియు వాటి గరిష్ట సైజు దాదాపు 30 కిమీ ఉంటుంది. అవి సౌర కుటుంబం యొక్క అత్యంత బాహ్య భాగం నుండి వస్తాయి, సూర్యుడి చుట్టూ తిరుగుతాయి మరియు వెనక్కి వెళతాయి. వాటిలో కొన్ని తిరిగి వస్తాయి, వాటిలో కొన్ని రావు! వాటిలో కొన్ని మార్గంలో నాశనం అవుతాయి. అవి సూర్యుడి వద్దకు రాగానే, అవి కరగడం ప్రారంభించి వాయువులను విడుదల చేస్తాయి. ఇది ఒక కనిపించే వాతావరణం లేదా కోమాని మరియు కొన్ని సార్లు తోకని కూడా ఉత్పత్తి చేస్తాయి. తోక ఎల్లప్పుడూ సూర్యుడి దూరంగా చూపబడుతుంది. ఇప్పటి వరకు మనకు 500 తోక చుక్కల కన్నా ఎక్కువ తెలుసు.

హేలీ అనే శాస్త్రవేత్త ఒక తోక చుక్క ప్రతి 76 సంవత్సరాలకు తిరిగి వస్తుందని కనుగొన్నారు. అతను మొదటి శాస్త్రవేత్తల గమనికలు ఉపయోగించారు, కొన్ని లెక్కలు చేసారు మరియు తోక చుక్క 1758లో తిరిగి వస్తుందని ఊహించారు. దురదృష్టవశాత్తు హేలీ, దీనిని అతను చూడకుండా 1742 లో మరణించారు! ఈ తోక చుక్క తిరిగి ఎప్పుడు కనిపిస్తుందో కనుగొనండి. ఇండియన్ శాస్త్రవేత్త వైను బప్పు, తను హార్వార్డ్ విశ్వవిద్యాలయంలో పిహెచ్.డి విద్యార్థిగా ఉన్నప్పుడు ఒక తోక చుక్కని కనుగొన్నారు.ఆ తోక చుక్క పేరు 'బప్పు–బోక్–న్యూక్రిక్' తోకచుక్క అని పేరు పెట్టారు (బోక్ మరియు న్యూక్రిక్ వైను బప్పుతో కలిసి పని చేసిన సహ విద్యార్థులు)

ఆసక్తి గల ఖగోళ శాస్త్రవేత్తలు (ఖగోళ శాస్త్రంలో ఆసక్తి గల వారు కానీ ఖగోళశాస్త్రంలో పనిచేస్తున్నందుకు ఏమీ ఆర్జించరు) ఆకాశాన్ని పరిశీలించి గమనికలు వ్రాస్తూ ఉంటారు. చాలా తోక చుక్కలను ఆసక్తి గల ఖగోళశాస్త్రవేత్తలు కనుగొన్నారు. విభిన్న అబ్జర్వేటరీల నుండి వారు డేటాని కూడా పొందగలరు, ఉదాహరణకి, సోలార్ మరియు హెలియోస్ఫెరిక్ అబ్జర్వేటరీ (ఎస్ ఒ హెచ్ ఒ), దానిలో విశ్లేషించి మరియు ఒక గ్రహాన్ని కనుగొంటారు. ఒక ఇండియన్ విద్యార్థి, ప్రఫుల్ శర్మ అతను XII తరగతిలో ఉన్నప్పుడు ఎస్ ఒ హెచ్ ఒ డేటా ఉపయోగించి ఒక తోకచుక్కని కనుగొన్నారు.

| | |
|---|---|
|  |  |
| చిత్రం 5ఎ: హేలీ తోక చుక్క 8 మార్చ్ 1986 నాడు తీసినది | చిత్రం 5బి: 103పి/హార్ట్లీ యొక్క కేంద్రకం ఒక అంతరిక్ష నౌక ద్వారా తీసినది.కేంద్రకం దాదాపు 2 కిమీ పొడవు ఉన్నది. |
| క్రెడిట్: నాసా ద్వారా/డబ్ల్యు. లిల్లర్ – ఎన్ ఎస్ ఎస్ డి సి యొక్క ఫోటో గ్యాలరీ (నాసా) :http://nssdc.gsfc.nasa.gov/photo_gallery/photogallery-comets.htmlhttp://nssdc.gsfc.nasa.gov/image/planetary/comet/lspn_comet_halley1.jpg, Public Domain, https://commons.wikimedia.org/w/index.php?curid=544352 | క్రెడిట్: నాసా ద్వారా/జె పి ఎల్-కాల్టెక్/యు ఎమ్ డి – http://www.nasa.gov/mission_pages/epoxi/images/version1/IINMVUAXF_6000002_001_001_crop.html, Public Domain, https://commons.wikimedia.org/w/index.php?curid=11964349 |

చిత్రం 5: తోక చుక్క

ఈ వస్తువులే కాకుండా, సౌర కుటుంబం దాదాపు శూన్యంగా ఉంటుంది.

సౌర కుటుంబం బయట ఏమి ఉన్నది? మన సూర్యుడు లాంటి ఇతర నక్షత్రాలు ఉన్నాయి. వాటిలో కొన్నిటికి గ్రహాలు వాటి చుట్టూ తిరుగుతూ ఉన్నాయి. ఇతర నక్షత్రాల చుట్టూ తిరిగే గ్రహాలను 'ఎక్సోప్లానెట్స్' అంటారు. ఇతర నక్షత్రాలు మరియు విశ్వం గురించి మనం పాఠం12లో మరింత నేర్చుకుంటాము.

# యూనిట్ 3: సౌర కుటుంబం మరియు ఆ పైన

## పాఠము 4: విశ్వానికి పరిచయం

### నక్షత్రాలు

చీకటి ప్రదేశంలో మీరు రాత్రి ఆకాశాన్ని గమించారా? మీరు వందల కొద్దీ నక్షత్రాలను తప్పక చూసి ఉంటారు. ఈ నక్షత్రాలు చాలా దూరంగా ఉన్నాయి. పరస్పరం సమీపంగా కనిపించే నక్షత్రాలు లేదా కొన్నిసార్లు ఒక నిర్దిష్ట ఆకారంలో ఉండేవి అస్సలు సమీపంగా ఉండవు. కొన్ని నక్షత్రాలు ప్రకాశవంతంగా కనిపిస్తాయి మరియు కొన్ని పాలిపోయినట్లు కనిపిస్తాయి. ఒక నక్షత్రం ప్రకాశవంతంగా ఉండటం వాస్తవంగా అది ఎంత పెద్దగా ఉన్నది మరియు అది ఎంత దూరం ఉన్నది అనే దానిని బట్టి ఉంటుంది.

సమీప నక్షత్రం, ప్రాక్సిమా సెంటారీ, సూర్యుడి నుండి[10] 4.25 కాంతి సంవత్సరాల దూరంలో ఉన్నది. సూర్యుడు (మరియు భూమి) ప్రాక్సిమా సెంటారీ నుండి ప్రయాణం చేయడానికి కాంతికి 4.25 సంవత్సరాలు పడుతుందని అర్థం. ప్రాక్సిమా తనకు తానే చిన్న నక్షత్రం మరియు కావున చాలా వెలిసిపోయినట్లు ఉంటుంది, మన కంటికి కనిపించదు, కానీ ఇది 4.37 కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న అల్ఫా సెంటారీ అనే మూడు నక్షత్రాల కుటుంబంలో భాగంగా ఉన్నది. ఇతర రెండు నక్షత్రాలు ఆల్ఫాసెంటారి దాదాపు సూర్యుడి సైజులో ఉన్నాయి. ఈ సౌర కుటుంబం మన సాధారణ కంటితో చూసినప్పుడు ఒక ఏక మూలంగా కనిపిస్తుంది మరియు రాత్రి ఆకాశంలో మూడవ అతి ప్రకాశమంతమైనది. ఇండియా నుండి, ఇది దక్షిణ అర్ధ భాగం సమీపంలో వేసవిలో (మే నుండి జూలై) కనిపిస్తుంది మరియు భారతీయ భాషలలో సముచితంగా దీనిని 'మిత్ర' (స్నేహితుడు అని అర్థం) అంటారు. పట్టిక 1 సూర్యుని ద్రవ్యరాశితో పోల్చినప్పుడు నక్షత్రాల ద్రవ్యరాశులు (అవి ఎంత పెద్దగా ఉన్నాయి అని మనకు ఒక అంచనాని ఇస్తుంది) మరియు సూర్యుడి నుండి అతి ప్రకాశవంతమైన కొన్ని నక్షత్రాల దూరాలను తెలుపుతుంది.[11]

పట్టిక 1: సూర్యుడి నుండి కొన్ని అతి సమీపంగా మరియు ప్రకాశవంతమైన నక్షత్రాలకు దూరాలు

| నక్షత్రం పేరు | సూర్యుడి యొక్క ద్రవ్యరాశికి గుణిజాలు ($M_\oplus$) | దూరం కాంతి సంవత్సరంలో | సూర్యుడు- భూమి దూరం 1 సెంమీ అయితే కిలోమీటర్లలో దూరం |
|---|---|---|---|
| ఆల్ఫా సెంటారీ (మూడు నక్షత్రాల సమీప గుంపు, రాత్రి ఆకాశంలో మూడవ అతి పెద్ద ప్రకాశవంతంగా చేస్తుంది) | 1.1 $M_\oplus$, 0.9 $M_\oplus$, 0.1 $M_\oplus$ | 4.25 | 2.7 |
| బెర్నార్డ్ నక్షత్రం (నాలుగవ సమీప నక్షత్రం, కంటికి కనిపించదు) | 0.1 $M_\oplus$ | 6 | 3.8 |

10 ఒక కాంతి సంవత్సరం దూరం పొడవు యొక్క యూనిట్. ఒక కాంతి సంవత్సరం శూన్యంలో కాంతి ఒక జూలియన్ సంవత్సరంలో (365.25 రోజులు) ప్రయాణించే దూరం ఇది 9.4605284 × 1015 మీటర్లకు సమానం.

11 గురుత్వాకర్షణ బలంతో నక్షత్రం చుట్టూ గ్రహాలు కదిలినట్లు, కొన్నిసార్లు నక్షత్రాలు కూడా పరస్పర గురుత్వాకర్షణ బలంతో పరస్పరం చుట్టూ కదులుతాయి.

12 $M_\oplus$ సూర్యుడి ద్రవ్యరాశి = 1.99 × 1030 కిలోగ్రాములు

| | | | |
|---|---|---|---|
| వోల్ఫ్ 359 (ఐదవ సమీప నక్షత్రం, కంటికి కనిపించదు) | M 90.0$_{\oplus}$ | 7.7 | 4.9 |
| సిరియస్ (రాత్రి ఆకాశంలో అత్యంత ప్రకాశవంతమైన రెండు నక్షత్రాలు ఉన్న గుంపు) | 2 M$_{\oplus}$, 0.98 M$_{\oplus}$ | 8.6 | 5.4 |
| కానోపస్ (రాత్రి ఆకాశంలో రెండవ అతి ప్రకాశవంతమైన నక్షత్రం) | 8.2 M$_{\oplus}$ | 74 | 46.8 |
| రిగెల్ (మూడు నక్షత్రాల గుంపు ఏడవ అతి ప్రకాశవంతంగా చేస్తుంది) | 23 M$_{\oplus}$, 3.8 M$_{\oplus}$, 2.9 M$_{\oplus}$ | ~ 1400 | 885.4 |

రిగెల్ లాంటి కొన్ని నక్షత్రాలు మన సౌర కుటుంబం నుండి 1400 కాంతి సంవత్సరాల దూరంలో ఉన్నాయి. అంటే మనం రిగెల్ వైపు చూస్తే మన కళ్లకు చేరే కాంతి రిగెల్ నుండి దాదాపు 1400 సంవత్సరాల ముందు మొదలైందని అర్థం. మనం ఇప్పుడు చూస్తున్నది 1400 సంవత్సరాల ముందు రిగెల్ ఎలా ఉన్నది. అలా నక్షత్రాలు మీకు గతాన్ని చూపుతాయి (ఒక జ్యోతిష్యుడు అనుకున్నట్లు భవిష్యత్తుని కాదు!)

